Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 157, పేజీలు - 08

మంగళవారం, ఆగష్టు 29, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## బీజేపీ తీరుపై క్షేత్రస్థాయిలో

# పలు అనుమానాలు

- **బీఆర్ఎస్ తో చీకటి బప్పందం**
- **అర్ధాంతరంగా ఢీల్లీ లిక్కర్ కేసు మూగింపు**
- **ఆఘమేగలపై అధ్యక్ష పదవి నుండి బండిని దించడం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల ముందు గెలుపే ముఖ్యంగా రాజీలేని పోరాటం చేస్తున్న బీజేపీపై ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. వాటిలో ముఖ్యంగా ఢీల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ పలుమార్లు విచారణ జరిపినా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయక పోవడానికి కారణం ఏమిటీ అనేది ప్రశ్నాత్మకంగా మారింది. ఆదే విధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను అకస్మాత్తుగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎందుకు మార్చాల్సి వచ్చిందనే సంశయం ప్రతి ఒక్కరిలో అనుమాన్నాని పొడ చూపుతున్న అంశంగా మారింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులపై ఆరా తీయగా వివిధ ప్రాంతాల్లోని ప్రజలు,ఫ పార్టీ కేడర్ నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన 119 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రధానంగా ఈ రెండు ప్రశ్నలు ఎదురైనట్టు సమాచారం. ఇదిలాఉండగా ఈ నెల 20వ తేదీ నుంచి 27 నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, ఒడిశా, అస్సోం, పుదుచ్చేరికి చెందిన బీజేపీ ప్రజాప్రతి నిధులు చేపట్టిన క్షేత్రస్థాయి పర్యటనలు ఆదివారంతో ముగిశాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు నుంచి తమకు అందిన సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక రూపంలో ఈ నెల 28-31 తేదీల మధ్య బీజేపీ జాతీయ నాయకత్వానికి సమర్పిస్తామని ఎమ్మెల్యే ప్రవాస్ యోజన తెలంగాణ ఇన్‌చార్జ్ భువనేశ్వర్ ఎంపీ అపరాజిత సారంగి తెలిపారు. అలాగే ముఖ్యంగా బీజేపీ పై ప్రజల్లో అభిమానానికి బదులు బీఅర్ఎస్ తో చీకటి ఒప్పందం జరిగిందనే అనుమానాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజల్లో నెలకొన్ని ఉన్న ఆభిప్రాయాన్ని సమీక్షిస్తే ఎమ్మెల్సీ కవిత అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, చర్యలు తప్పవంటు జాతీయ అగ్రనాయకత్వం మొదలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యనేతల వరకు ప్రక టనలు గుప్పించి ఈ దిశలో ఏ చర్యలు చేపట్టక పోవడం పార్టీకి నష్టం చేసిందని కొందరు తమ అభిప్రాయం చేసినట్టు తెలిసింది.ఎన్నికలకు

6లో ▶

## ఏం జరుగుతోంది.?

# ప్రతికారమా.?

- **ఆర్టికల్ 370 రద్దు పిటిషన్లపై రోజువారీ విచారణ**
- **నేరుగా వాదనలు వినిపించిన ప్రభుత్వ లెక్చరర్**
- **సస్పెండ్ చేసిన జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదించిన ప్రభుత్వ కాలేజీ లెక్చరర్‌ను విధుల నుంచి తొలగించారు. ఈ విషయం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి రావడంతో తీవ్రంగా స్పందించింది. ఆయన్ను విధుల నుంచి ఎందుకు తొలగించారని? కోర్టులో వాదనలు వినిపిస్తే సస్పెండ్ చేస్తారా? అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆయన ఎందుకు పక్కనబెట్టారో తెలుసుకోవాలంటూ అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ

6లో ▶

## మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు షాక్

- **గాదరి కిషోర్ కుమార్ పిటిషన్ కొట్టివేత**
- **గాదరి కిషోర్‌ను కూడా అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఉన్నత న్యాయస్థానం వరుసగా షాకులిస్తోంది. ఇప్పటికే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావును అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు తీర్పునివ్వగా ఆయన సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇక మొన్నటికి మొన్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మరో ఎమ్మెల్యేకూ ఝలక్ ఇచ్చింది హైకోర్టు. తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ పార్టీ నేత అద్దంకి దయాకర్ వేసిన పిటిషన్ వేయగా.. దాన్ని

6లో ▶

## చంద్రబాబుకు సొంత కొడుకుపై

# నమ్మకం లేదు

**- జీవితమంతా కుట్రలే**

- నగరిలో విద్యా దీవెన నిధుల విడుదల
- బటన్ నొక్కి జమ చేసిన సీఎం జగన్
- అధిక ఫీజులు వసూలు చేస్తే 1902 కాల్ చేయాలని సూచన
- చంద్రబాబు, పవన్‌లపై పంచ్‌లు

6లో ▶



## పదవీ కాలం ముగిసే వరకు మాత్రమే

# బీఆర్ఎస్‌లో ఉంటా

- **కాంగ్రెస్ పార్టీ నుండే వచ్చాను... మళ్లీ అదే పార్టీలోకి వెళ్తానన్న ఎమ్మెల్యే**
- **బీఆర్ఎస్ తనను పక్కన పెట్టిందని ఆవేదన**
- **ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో లేని రేఖానాయక్ పేరు**

6లో ▶



## ఎన్టీఆర్ శతజయంతి

# స్మారక నాణెం విడుదల

- **ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం**
- **నాణెం విడుదల చేసిన రాష్ట్రపతి - హాజరైన ఎన్టీఆర్ కుటుంబం**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న దివంగత నందమూరి తారక రామారావు శతజయంతి స్మారక రూ.100 నాణెంను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విడుదల చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో.. జేపీ నడ్డా, చంద్రబాబు, దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, నందమూరి బాలయ్యతో పాటుగా ఎన్టీఆర్ కుటుంబ

6లో ▶




# ప్రజల డేటా ప్రైవేటు సంస్థలకు

- ఢిల్లీలో సీఈసీతో ముగిసిన చంద్రబాబు భేటీ
- దాదాపు గంటపాటు సాగిన సమావేశం
- ఓట్ల అక్రమాలపై సాక్ష్యాధారాలన్నీ ఈసీకి అందించామన్న చంద్రబాబు
- నిబంధనలు ఉల్లంఘించే పార్టీలను రద్దు చేసే అధికారం ఈసీకి ఉందని వెల్లడి

6లో ▶



# నింగికి నిచ్చెనలా బిల్డింగులు

- **హైదరాబాద్‌లో టాలెస్ట్ బిల్డింగులు - టాప్ 10 బిల్డింగులకు ఆమోదం**
- **ముంబయి తర్వాత హైదరాబాద్‌లోనే**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ విశ్వనగరంగా మారుతోంది. ఇప్పటికే అందుకు తగ్గట్టుగా నగర రూపురేఖలు మారిపోతున్నాయి. అయితే హైదరాబాద్ అంటేనే అందరి మనసుల్లో అద్దాల మేడలు, పెద్దపెద్ద బిల్డింగులు కదలాడుతాయి. కాగా ఆ పెద్ద పెద్ద బిల్డింగుల్లో కొన్ని ఆకాశంలోకి చొచ్చుకుపోయినట్టే కనిపిస్తుంటాయి. అలాంటి భవనాలు నగరంలో ఇప్పటికే ఎన్నో ఉన్నా వచ్చే మరో ఐదారేళ్లలో మరిన్ని రాబోతున్నాయంటా. అవి ఏకంగా హైదరాబాద్ రూపురేఖల్ని మార్చేసేలా ఉంటాయంటా. ఆకాశంలోని చుక్కల్ని అందుకునేందుకు నిచ్చెనేసినట్టు ఉండేలా భారీ భారీ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. అయితే ఈ బిల్డింగుల్లో 48 నుంచి గరిష్ఠంగా 59 అంతస్తులు ఉండనున్నట్టు తెలుస్తోంది.అయితే అలాంటి అతి ఎత్తైన టాప్-10 భవనాల ప్రణాళికలకు పురపాలక శాఖ ఆమోదం తెలిపినట్టు ఆ శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు. అయితే అందులో కనీసం 5 భవంతులు కోకాపేట నియోపోలిస్ ప్రాంతాల్లోనే నిర్మాణం కానున్నట్టు తెలిపారు. కాగా పుప్పాలగూడలో 59 అంతస్తులతో నిర్మితమవుతున్న ఓ బిల్డింగ్ 2029 మార్చి వరకు పూర్తవుతుందని అర్వింద్ కుమార్ వెల్లడించారు. కాగా ఎత్తైన భవనాల్లో ముంబయి తర్వాత హైదరాబాదే రెండో స్థానంలో ఉందని అర్వింద్ కుమార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. టాప్ 10 టాలెస్ట్ బిల్డింగుల వివరాలతో

6లో ▶

## అసెంబ్లీ ఎన్నికలు

# టీడీపీకి అగ్ని పరీక్ష

**- తెలంగాణ రిజల్ట్.. ఆంధ్రాలో ఎఫెక్ట్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ తెలుగు దేశం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని 119 స్థానాల్లో అభ్యర్థులను నిలుపుతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, ముఖ్య నేతలతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈమేరకు త్వరలోనే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. లిస్ట్ ప్రకటించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర కూడా చేయాలని చంద్రబాబునాయుడు సూచించినట్లు వెల్లడించారు.

### నిలిచేదేవరు.. గెలిచేదెవరు.?

పోటీ చేస్తామనడం వరకు బాగానే ఉంది. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీటీడీపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. 2004 తర్వాత తెలంగాణలో అధికారంలోకి రాలేదు. మరోవైపు 2014 తర్వాత పార్టీ నేతలు, గెలిచిన ఎమ్మెల్యేలు క్రమంగా టీఆర్ఎస్‌లో చేరుతూ వచ్చారు. గతేడాది రాష్ట్ర అధ్యక్షుడు ఎల్‌రమణ కూడా టీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్ లాంటి సీనియర్లు టీడీపీని వీడారు. రేవంత్‌రెడ్డ కాంగ్రెస్‌లో చేరారు. ఈ పరిస్థితిలో టీడీపీకి క్యాడర్‌ఉన్నా లీడర్లు లేరు. ఇలాంటి పరిస్థితిలో వచ్చే ఎన్నికల్లో 119 స్థానాల్లో బరిలో నిలిచేందుకు అభ్యర్థులు దొరుకుతారా దొరికినా గెలుస్తారా అన్నసందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ఇక్కడ గెలిచి.. అక్కడ సత్తా చాటాలని

వాస్తవానికి టీడీపీ ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. చంద్రబాబు సీఎంగా విజన్ 2020 పేరుతో అభివృద్ధి పనులు చేపట్టారు. హైటెక్‌సిటీ, రింగ్ రోడ్డు, ఫ్లై ఓవర్లు, ఎత్తయిన భవనాలు నిర్మించారు. నేడు తెలంగాణ అభివృద్ధికి, ఆర్థికంగా దూసుకుపోవడానికి నాటిన తన విజనేకారణమని చెబుతున్నారు. కానీ, నాడు తలసరి ఆదాయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవలేదు. ఆదాయం పెరగలేదు. పంటల దిగుబడి పెరుగలేదు. అయినా తెలంగాణలో క్యాడర్ బలంగా ఉన్నందున అన్ని స్థానాల్లో పోటీకి చంద్రబాబు కూడా

6లో ▶

## ఆటోమొబైల్, ఫార్మా, టూరిజం రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీని వల్ల యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని సోమవారం మోదీ రోజ్‌గార్ మేళాలో ఉపాధి పొందిన వారికి నియామక పత్రాలు ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 51వేలకు పైగా అపాయింట్‌మెంట్ లెటర్స్ యువతకు పంపిణీ చేశారు. వీరిలో ఎక్కువ మంది భద్రతా దళాలకు చెందిన వారు ఉన్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా నియమితులైన వారికి మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు అందించారు. వీరిని మోదీ అమృత్ రక్షకులుగా పేర్కొన్నారు. మన దేశ యువతకు కొత్త మార్గాలను అందజేయడం కోసం పారామిలిటరీ బలగాల నియామక ప్రక్రియలో అనేక

6లో ▶

# ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నిర్లక్ష్యం వైఖరికి నిలువెత్తు నిదర్శనం

**నిజాంపేట్ నస్కాల్ రోడ్ దుస్థితి**

**బిఆర్ఎస్ వద్దు కాంగ్రెస్ ముద్దు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నిజాంపేట మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ నస్కల్ ప్రధాన రహదారి రోడ్డును సోమవారం టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, టిపిసిసి సభ్యులు సుప్రభాత రావు,నస్కల్ రోడ్డును సందర్శించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నిజాంపేట నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే రోడ్డు మరమత్తులకై గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ రోడ్డు పరిస్థితి గత మూడు సంవత్సరాల క్రితం ఏ విధంగా ఉన్నదో అదేవిధంగా ఉన్నదన్నారు.రోడ్డు బాగో లేక బస్సులు ఆటోలు పూర్తిగా బందు అయ్యాయని. గ్రామస్తులకు బస్సు ఆటో సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నపట్టించుకునేనాధుడేకరువయ్యారన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే అంబులెన్స్ రావాలంటే రాని పరిస్థితి నెలకొందని. స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనం అని. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అదేవిధంగా అధికారుల కూడా చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు.ఇకనైనా నస్కల్ రాంపూర్,నంద గోకుల్,రోడ్డు పనులను త్వరత గతిన పూర్తి చేయాలని. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,హఫీజ్ మొల్సబ్, డాకి స్వామి,అల్లాడి వెంకటేష్,మాసుల సిద్ధరాములు,ప్రవీణ్ కుమార్,అజిజ్,జాకీర్ నవీన్, చౌదరి, తలహ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భారత, నేపాల్ శాంతి రాయబారి



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)ప్రముఖ పుణ్యక్షేత్రం అయినటువంటి అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకున్న భారత్,నేపాల్ దేశ శాంతి రాయబారి భారత రత్న డా.రామ్ తిలక్ చెరుకూరి కుటుంబ సమ్మతం గా శ్రీశైలంలో భ్రమరాంభ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నారు. సాక్షిగణపతి స్వామి వారి వద్ద ప్రేత్యేక పూజాలు జరిపిబచుకొని అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం బ్రహ్మముహూర్తన నందిశ్వర స్వామివారికి అభిషేకం చేసుకొని భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వాళ్లను దర్శించుకోని వేదోచరణ తో ఆశీర్వాదం అందించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి స్వామి వారి సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# మహిళల భద్రత పోలీసుల బాధ్యత

**కూచి రాజు పల్లి పాఠశాలలో అవగాహన సదస్సు**



మంథని (ప్రశ్న న్యూస్)మంథని పోలీస్ ల ఆధ్వర్యంలో కూచిరాజ్ పల్లి గ్రామంలోని మైనారిటీ పాఠశాల విద్యార్థులకు సైబర్ మోసాలు,ఉమెన్ సేఫ్టీపై,ట్రాఫిక్ రూల్స్ పై మంథని రక్షక భటాధికారులు కిరణ్ కుమార్,రాణి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాపోలీస్ అధికారులకి విద్యార్థినిలు రాఖీలు కట్టారు. మీకు మేము ఎల్లప్పుడూ రక్ష అని పోలీస్ భరోసా ఇచ్చారు.రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి )ఆదేశాల మేరకు మహిళల రక్షణ, భద్రతకి పోలీస్ శాఖ ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ పోలీసు ఆధ్వర్యంలో మహిళల భద్రత – పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా పోలీస్ అధికారులకి విద్యార్థినిలు రాఖి లు కట్టి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం, ఎస్ ఐ రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రం లో గో సంరక్షణ పథకానికి కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి, నెల్లూరు వాస్తవ్యులు అరుంధతి 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు ఏ. నాగరాజుకు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలు పారదర్శకత లేదు

**దళిత బంధు ప్రొసీడింగ్ కాపీలను దగ్ధం చేసిన దళిత, ప్రజాసంఘాల నాయకులు**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని దళిత బంధు ఎంపిక పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకి వచ్చిందని ఇది దళితుల బందు కాదని దగా బందు అని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంథని ప్రధాన చౌరస్తాలో దళిత బంధు ప్రొసీడింగ్ కాపీలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మంథని మండలంలో దళిత బందును పారదర్శకంగా ఎంపిక చేయలేదని గ్రామీణ ప్రాంతాల్లో వార్డు మెంబర్, ఉపసర్పంచ్, సర్పంచ్,ఎంపీటీసీ, లను బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకుల, ఎంపీపీ, జెడ్పిటిసి పేర్లు ఈ దళిత బంధు లిస్టులో ఉండడం దానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దళిత బంధు కింద మంజూరైన లిస్టును పునః పరిశీలించి గ్రామాల్లో సెంటు భూమి కూడా లేని నిజమైన నిరుపేదలను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ నాయకులు దళిత బంధు పేరుతో లబ్ధి పొందిన వారితో మాత్రమే ఓట్లు వేయించుకోవాలని అన్నారు. స్వార్ధపూరితంగా, ఏకపక్షంగా నిర్ణయం చేసిన దళిత బంధు లబ్ధిదారుల ప్రక్రియ గురించి బి ఆర్ ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా మా దళితులను వాడుకోవాలని చూసిన బి ఆర్ ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి మాకు దళిత బంధు ఇస్తేనే మేము ఓట్లు వేస్తామని ఖరాకండిగా బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలన్నారు. ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడ్డా నాయకులు సమాధానం ఇవ్వాలని నిలదీశారు. వెంటనే ఈ దళిత బంధు లబ్ధిదారుల లిస్టు రద్దు చేయాలని, లబ్ధిదారుల ఎంపికను పునః పరిశీలించి నిజమైనటువంటి నిరుపేద దళితులను ఎంపిక చేయాలని లేనిపక్షంలో మంథని మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న దళిత బంధు దరి చేరని దళితులందరినీ ఏకం చేసి క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బూడిద తిరుపతి, బూడిద గణేష్,ఆర్ల సందీప్, బోసిల్లి శంకర్,మంథని కిష్ట స్వామి,విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పైన విశ్వాసం ఉన్నది

**నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ మనకే**

**కార్యకర్తలు అధైర్య పడొద్దు..!!**

**బి.ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వెల్లడించిన నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి**



మెదక్ మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ పట్టణంలోని సోమవారం నాడు సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నర్సాపూర్ నియోజకవర్గస్థాయి బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలు గుమ్మడిదల నుండి నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వందల కారులతో కానువాయితో ర్యాలీగా బయలుదేరి చాకరిమెట్ల ఆంజనేయ స్వామి దర్శించుకుని పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డిమాట్లాడుతూముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పైన నాకు పూర్తి విశ్వాసం నమ్మకం ఉంది భారీ మెజార్టీతో నేనే గెలుస్తాను అనే నమ్మకం నాకుంది నియోజకవర్గంలో ప్రజలు కార్యకర్తల బలం అభిమానం నాపైనే ఉంది అని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి రానున్న ఎన్నికల్లో గెలుపుకు నిదర్శ సూచకాలని ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫునుండి తానే అసెంబ్లీ బరిలో ఉండడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రెండవ దశలో ఎన్నికలలో తాను అత్యధిక మెజారిటీతో గెలిపించిన నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలే మూడవసారి కూడా తనని ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత నియోజవర్గ ప్రజలకే ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ బిఆర్ఎస్ నాయకులు మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్ వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపిటిసిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు కౌల్చారం మండలం యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు సాగర్ శివ గౌడ్ సాయి గౌడ్ ఆరెట్ల విజయ్ రాకేష్ గౌడ్ నరేందర్ రెడ్డి లక్ష్మారెడ్డి మల్లేష్ గౌడ్ భూషణం జాన్ సైఫ్ ఫైజాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను చెరువుల వదిలిన మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ 60 ఏళ్ళ పాలన లో జరగని అభివృద్ధి 2014 తర్వాత బిఆర్ ఎస్ పాలనలో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మెదక్ మండలం కోంటూరు పెద్ద చెరువులో సబ్సిడీపై 1,84,500 చేప పిల్లల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో చెరువులు అన్ని నిండడం వలన చేప పిల్లలువదిలినీలివిప్లవంతీసుకురావాలన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని అన్నారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక గ్రామపంచాయతీఏర్పాటుఅవుతుందన్నారు.గ్రామంలో20కుటుంబాలకుదళితబంధుఅందజేశామని, త్వరలో గృహలక్ష్మి ద్వారాఇళ్లుమంజూరవుతాయన్నారు. ఆర్కియాలజీ ఆధీనంలో ఉన్నందున ఆశు రాన పరమతులు చేపట్టలేకపోతున్నామన్నారు.కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సమస్య తీరిందన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంతో పాటు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు వచ్చాయని త్వరలో మెడికల్ కళాశాల ఏర్పాటు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ యం. లావణ్య రెడ్డి, ఆత్మ చైర్మన్ అంజాగౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం. ఆంజనేయులు, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు కిష్టయ్య, మెదక్ ఎమ్మార్వో శ్రీనివాస్,నాయకులు రవి సిద్ధ గౌడ్,మోహన్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో అధునాతన గ్రోహెయిర్ గ్లోస్కిన్ క్లినిక్ ప్రారంభం

**- ఇది హెయిర్ రీగ్రోత్, స్కిన్ ట్రీట్‌మెంట్ బ్రాండ్.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ 23వ శాఖను సోమవారం గచ్చిబౌలిలో ప్రారంభించారు. ఇది హెయిర్ రీగ్రోత్, స్కిన్ ట్రీట్‌మెంట్‌లో ప్రముఖ బ్రాండ్‌గా పేరుగాంచింది. ఈ క్లినిక్ లో అత్యున్నతమైన సేవలు కలవు. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. జుట్టు తిరిగి పెరగడానికి అందుబాటులో ఉన్న వెల్‌నెస్ సొల్యూషన్లను అందించడంలో ఇది అత్యంత ప్రాముఖ్యత పొందింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అధునాతన గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ 2021లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. నిబద్ధత, కచ్చితమైన విధానంతో అభివృద్ధి చెందుతుంది. ఈ బ్రాండ్ 2024 నాటికి వంద క్లినిక్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. అధునాతన గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ సమగ్ర హెయిర్ ట్రీట్‌మెంట్ల క్లినికల్, నాన్-క్లినికల్ విధానాలను కలిగి ఉంది. వీటిలో పెర్క్యుటేనియస్ ఎఫ్యూఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పీఆర్పీ ప్రోం, లేజర్ హెయిర్ థెరపీ, అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ కాస్మెటిక్ సిస్టమ్ తదితర ఎన్నో ఉన్నాయి. ఎఫ్డీఏ ఇంకా క్లినిక్ హైడ్రాఫేషియల్, క్యూ స్విచ్డ్ లేజర్, కెమికల్ పీల్, బొటాక్స్, ఫిల్లర్స్, థ్రెడ్ లిఫ్ట్, ఫుల్ బాడీ లేజర్, ఫేస్ పీఆర్పీ, మొటిమలను తొలగించడం అనేక ఇతర చర్మ చికిత్సలను అందిస్తోంది. క్లినిక్‌లో అత్యాధునిక పరికరాలు ఉన్నాయి. ఈస్తటిక్ మెడిసిన్ రంగంలో ప్రపంచ స్థాయి నిపుణులచే నిశితంగా నిర్వహించబడే పేటెంట్ పొందిన హై-ఎండ్ మెషినరీని కలిగి ఉంది. ఇది అద్భుతమైన ఫలితాలను రాబట్టడానికి వీలవుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిమ్స్ ప్రొఫెసర్, హెచ్వోడీ, జనరల్ మెడిసిన్, జెరియాట్రిక్స్ డాక్టర్ వై సత్యనారాయణ రాజు, నటుడు రవివర్మ హాజరయ్యారు. గౌరవ అతిథి, శరన్ వెల్ జే, బ్రాండ్ ఓనర్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్, అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ %ఽ% గ్లోస్కిన్ క్లినిక్‌బీ ఫ్రాంచైజీ యజమానులు హరిణ్య గౌని, శ్రీధర్ పురుషోత్తం, డాక్టర్ రాధిక రెడ్డి యాదాటి సిబ్బంది పాల్గొన్నారు.

# అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐకియా

**-అంతర్జాతీయ ప్రమాణాలతో ఐకియా స్టోర్**

**ఐకియా స్టోర్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**


**-హాజరైన తెలంగాణ ఐటి ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్**

**- ఐకియా సీఈఓ సునానే పూల్వేరర్, మార్కెట్ మేనేజర్ క్రిస్టోఫె**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గచ్చిబౌలి లోని ఐకియా స్టోర్ ఐదవ వార్షికోత్సవ వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.స్వీడిష్ గృహోపకరణాల రిటైలర్ అయిన ఐకియా ప్రపంచ వ్యాప్తంగా 80 సంవత్సరాలు పూర్తి చేసుకొని,హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మొదటి స్టోర్ ఐదు సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఐకియా సీఈఓ సుసానే పుల్వెరెర్, మార్కెట్ మేనేజర్ క్రిస్టోఫె తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ స్వీడన్ దేశానికి చెందిన ఈ కంపెనీ భారతదేశం లో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఐదు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చిందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ సహకారంతోనే ఐకియా తన స్టోర్ ను అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన హైదరాబాద్ లో ఏర్పాటు చేసిందన్నారు.. ఐకియా స్టోర్ అనతికాలంలోనే మంచి గుర్తింపు ను తెచ్చుకుందన్నారు.. ఈ ఐదు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కోవిడ్ ఉన్నా ఆ పరిస్థితులను ఎదుర్కొని ఆన్ లైన్ వ్యాపారులు కొనసాగించింది. ప్రభుత్వం తరపున ఫర్నిచర్ పార్క్ ను ఏర్పాటు చేశామని ఐకియా సప్లైయర్స్ ని దాంట్లో కార్యకలాపాలు కొనసాగించాలని సూచినట్లు పేర్కొన్నారు.స్వీడిష్ కంపెనీ హైదరాబాద్ ను గేట్ వే గా సెలెక్ట్ చేసుకొని అభివృద్ధి చెందడం సంతోషించదగ్గ విషయమన్నారు..

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో తలపాగా వస్త్రం రుద్రాక్షల విక్రయం ప్రారంభం



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)శ్రీ స్వామివారి తలపాగా వస్త్రం, రుద్రాక్షలను భక్తులు కొనుగోలు చేసేందుకు వీలుగా విక్రయానికి అందుబాటులో ఉంచడం జరిగింది.ఆలయ ప్రాంగణములోని కైలాసకంకణాల విక్రయకేంద్రంలో ఈ పాగావస్త్రం మరియు రుద్రాక్షల విక్రయాలు ప్రారంభించబడ్డాయి.శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపి ఈ విక్రయాలు ప్రారంభించడం జరిగింది.




దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న మొదటగా వీటిని స్వయంగా కొనుగోలు చేసి విక్రయాలను ప్రారంభించారు.కాగా ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి రోజున ఆలయంలో పాగాలంకరణ చేయడం జరుగుతోంది. మన వివాహాలలో పెండ్లికుమారిని తలపాగాను చుట్టడం ఒక సంప్రదాయం. ఈ ఆచారమే శ్రీశైలాయలంలో పాగాలంకరణ పేరుతో ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ పాగాను శ్రీస్వామివారి గర్భాలయ విమానగోపురం శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించడం జరుగుతుంది.స్వామివారి ఈ తలపాగా వస్త్రాన్ని మరియు పంచముఖ రుద్రాక్షలు (3 నెంబర్లు) కలిపి ఒక్కింటికి రూ.150/-ల చొప్పున శ్రీస్వామివారి తలపాగా వస్త్రం పేరుతో భక్తుల సౌకర్యార్థం విక్రయానికి అందుబాటులో ఉంచడం జరిగింది.అదేవిధంగా కేవలం రుద్రాక్షలు మాత్రమే కోరుకునే భక్తుల సౌకర్యార్థం మూడు ముఖాల రుద్రాక్షలు (3 నెంబర్లు) కలిగిన పాకెట్ను ఒక్కింటికి రూ.50/-లతో భక్తులకు అందుబాటులో ఉంచడం. జరిగింది.ఈ కార్యక్రమములో స్వామివారి ఆలయ ప్రధానార్చకులు శివప్రసాద్స్వామి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, స్వామివారి ఆలయ ఉపప్రధానార్చకులు శివశంకరయ్యస్వామి, ఆలయ కార్యాలయ పర్యవేక్షకురాలు పి.దేవిక, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఇస్రో గఘన అడుగులు..

రాబోయే రోజుల్లో అంగారకుడితో పాటు శుక్రుడిపై కూడా పరిశోధనలు దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది. అయితే ఇందుకు మరింత పెట్టుబడుల కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. స్పేస్ సెక్టార్‌లో విస్తరించి.. భారత్‌ను ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే చంద్రుడికి సంబంధించి రోవర్ పంపే మరిన్ని చిత్రాల కోసం ఇస్రో బృందం ఆసక్తితో ఎదురుచూస్తోంది. ప్రస్తుతం చందమామపై శాస్త్రీయ అధ్యయనం, పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెడుతున్నామన్నామని తెలిపారు. అంతరిక్షంలో విస్తరించి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే ఇస్రో లక్ష్యమని పేర్కొన్నారు. ఇస్రో ప్రధానమంత్రి దార్శనికతను అమలు చేయగలుగుతోంది. స్పేస్ సెక్టార్‌లో విస్తరించి.. భారత్‌ను ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అలాగే చంద్రుడికి సంబంధించి రోవర్ పంపే మరిన్ని చిత్రాల కోసం ఇస్రో బృందం ఆసక్తితో ఎదురుచూస్తోందన్నారు. ప్రస్తుతం చందమామపై శాస్త్రీయ అధ్యయనం, పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెడుతున్నామన్నామని తెలిపారు. అయితే ఈ సందర్భంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌పై కూడా ఆయన స్పందించారు. దీన్ని సెప్టెంబర్ మొదటి వారంలో ప్రయోగించే అవకాశం ఉందని తెలిపారు. అయితే, ఈ ఆదిత్య ఎల్-1 లాంచ్‌కు సంబంధించి చివరి తేదీని ఒకటి, రెండు రోజుల్లోనే ప్రకటించనున్నామని చెప్పారు. ఆదిత్య ఎల్-1 మిషన్‌ను నింగిలోకి పంపిన తర్వాత.. లాగ్రాంజ్ పాయింట్‌కు చేరుకునేందుకు దాదాపు 125 రోజుల వరకు పడుతుందని సోమ్‌నాథ్ తెలిపారు. మరో వైపు ప్రగ్యాన్ రోవర్ మామూలోడు కాదు.. సెకన్‌కు సెంటీమీటర్ మాత్రమే నడుస్తున్నాడు.. బుజ్జిగాడు చాలా కంటెంట్ ఉన్నోడు.. ఆరు చక్రాలతో చంద్రుడి శిఖరంపై ఠీవిగా నిలబడి దిక్కులు చూస్తూ.. ఫోటోలు తీస్తూ.. రకరకాల అన్వేషణలు చేస్తూ చరిత్ర సృష్టిస్తున్నాడు. అంతేనా ఇప్పటికే ఇస్రో అప్పగించిన రెండు కీలక పనులను కంప్లీట్ చేసి.. నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లాడట.. మూడో లక్ష్యాన్ని కూడా ఇన్‌టైమ్‌లో చేయాలని.. ముమ్మరంగా పని చేస్తున్నాడు. సెకన్ కూడా గ్యాప్ లేకుండా.. రెస్ట్ తీసుకోకుండా.. అలుపు సొలుపు తెలియకుండా.. ఎవ్వెరీ సెకండ్ దమ్మున్న చిన్నోడు జాబిలిపై దుమ్ము రేపుతున్నాడంట.. ముఖ్యంగా శివశక్తి పాయింట్ దగ్గరే రోవర్ రఫ్ఫాడిస్తున్నాడట..రోవర్ మూన్‌వాక్ ను ఇస్రో ఎప్పటికప్పుడు షేర్ చేస్తోంది.. చంద్రుడి తలపై రోవర్ చక్రాల గుర్తులు గుండెలు ఉప్పొంగేలా చేస్తున్నాయి. అంతేనా..జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన రోవర్.. చెప్పిన పని చెప్పినట్లు చేస్తోందట.. జాబిల్లిపై భారత సంతకం చేస్తూ పరుగులు పెడుతోంది. పరిశోధనల్లో భాగంగా ప్రగ్యాన్ రోవర్ తీసే ఫోటోలు, వీడియోలను ఇస్రో ఎప్పటికప్పుడు విశ్లేషిస్తోంది.. ఎంతో సమాచారం ఉంటోందని కూడా చెబుతోంది.. ల్యాండర్ లెగ్ ర్యాంప్ మీదుగా జారుకుంటూ కిందికి దిగింది. కొంతదూరం ప్రయాణించిన తరువాత తనను తాను ఎడమవైపునకు టర్న్ తీసుకోవడం ఇందులో కనిపిస్తుంది. మూడు లక్షలా 84 వేల కిలోమీటర్లు ప్రయాణించి కూడా.. ఇంత యాక్టివ్‌గా పని చేస్తూ.. ప్రపంచాన్నే అబ్బురపరుస్తోంది ఈ చిట్టి ప్రగ్యాన్ రోవర్.. ఇంకా కొద్దిరోజులు ఇదే పనిమీద బిజీగా ఉండే రోవర్ ప్రతిభా పాటవాలు అనంతం..తాజాగా రోవర్‌కు సంబంధించిన మరో కొత్త వీడియోను ట్విటర్‌లో షేర్ చేసింది ఇస్రో. ఇందులో ల్యాండర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత జాబిల్లి ఉపరితలంపై రోవర్ చక్కర్లు కొడుతోంది. ల్యాండర్ లెగ్ ర్యాంప్ మీదుగా జారుకుంటూ కిందికి దిగింది. కొంతదూరం పాటు ప్రయాణించిన తరువాత తనను తాను ఎడమవైపునకు టర్న్ తీసుకోవడం ఇందులో కనిపిస్తుంది. ఇందులో చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ చక్రాల గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. "చంద్రుడి రహస్యాలను తెలుసుకునేందుకు ప్రజ్ఞాన్ రోవర్.. శివశక్తి పాయింట్ వద్ద చక్కర్లు కొడుతోంది" అని ఇస్రో రాసుకొచ్చింది.భారత కాలమానం ప్రకారం ఆగస్ట్ 23 సాయంత్రం 6.04 గంటలకు చంద్రయాన్ 3 లో భాగమైన విక్రం ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై దిగింది. ఆ తరువాత, ల్యాండింగ్ సమయంలో రేగిన దుమ్ము, దూళి సెటిల్ అయిన తరువాత, దాదాపు మూడు గంటల అనంతరం, భారత కాలమానం ప్రకారం రాత్రి 9.04 గంటలకు రోవర్ సైడ్ ప్యానెల్ నుంచి ఒక ర్యాంప్ చంద్రుడి మీదకు జారింది. దానిపైనుంచి ప్రజ్ఞాన్ రోవర్ నెమ్మదిగా చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టింది. ఆ తరువాత తనలోని పేలోడ్స్ అన్నింటిని సిద్ధం చేసుకున్న ప్రజ్ఞాన్ రోవర్.. క్రమంగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది.

చంద్రయాన్ 3 ల్యాండర్ దిగిన ప్రదేశాన్ని శివ శక్తి పాయింట్ గా ప్రధాని మోదీ నామకరణం చేసిన విషయం తెలిసిందే.శివ శక్తి పాయింట్ వద్ద ప్రజ్ఞాన్ రోవర్ దాదాపు 8 మీటర్ల దూరం నెమ్మదిగా ప్రయాణం సాగించింది. మార్గ మధ్యంలో చంద్రుడి ఉపరితలాన్ని పరిశీలిస్తూ, విశ్లేషిస్తూ ప్రయాణం సాగించింది. ఈ వీడియోను ఇస్రో ట్విటర్ లో షేర్ చేసింది. "చంద్రుడి దక్షిణ ధ్రువంలో దాగిన రహస్యాలను అన్వేషిస్తూ శివశక్తి పాయింట్ చుట్టూ తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్" అనే కామెంట్ ను కూడా జత చేసింది.

చంద్రయాన్ 3 కి సంబంధించిన మూడు లక్ష్యాలలో ఇప్పటివరకు రెండు లక్ష్యాలు నెరవేరాయని ఇస్రో ప్రకటించింది. చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ కావడమనే తొలి లక్ష్యం కాగా, చంద్రుడి ఉపరితలంపైకి రోవర్ సురక్షితంగా దిగి, ఆ నేలపై తిరగాలన్నది రెండో లక్ష్యం అని వివరించింది. చంద్రుడి ఉపరితలాన్ని, వాతావరణాన్ని, ప్రకంపనాలను, కెమికల్ కాంపొజిషన్ ను శాస్త్రీయంగా విశ్లేషించ డమనే మూడో లక్ష్యం దిశగా ప్రజ్ఞాన్ రోవర్ సాగుతోందని వివరించింది.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు




పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి







చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. ఈ పర్యటన కోసం ఏసీ



వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..** శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి.

పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371

# కనీసం 2 ఎంబీపీఎస్ వేగం ఉండాలి

న్యూఢిల్లీ: 'దేశంలో బ్రాడ్‌బ్యాండ్ నిర్వచనాన్ని మార్చాలి. ఇంటర్నెట్ కనీస వేగం ఇప్పుడున్న 512 కేబీపీఎస్ నుంచి 2 ఎంబీపీఎస్‌కు చేర్చాలి' అని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం తన లేఖలో టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్‌ని కోరింది. నిర్వచనం మార్పు, వేగం పెంపు ప్రతిపాదనలు ఎన్నాళ్ల నుంచో పెండింగులో ఉన్నాయని ఫోరం తెలిపింది. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ వేగం పెంపునకు ప్రణాళిక అన్న అంశంపై ట్రాయ్ సంప్రదింపుల పత్రంపై ఫోరం తన స్పందనను తెలియజేసింది.'కమ్యూనికేషన్ సాంకేతిక పరిజ్ఞానం కొన్నేళ్లుగా తీవ్రంగా మారి పోయింది. దేశంలో డేటా సేవలకు పూర్తిగా నూతన మార్కెట్లు పుట్టుకొచ్చాయి.



ఇంటర్నెట్ ఆధారిత ఆధునిక అప్లికేషన్స్, వాటి వినియోగానికి ప్రస్తుత నిర్వచనం ప్ర కారం నిర్దేశించిన దాని కంటే అధిక స్పీడ్ ఉండాలి. బ్రాడ్‌బ్యాండ్ ప్రస్తుత నిర్వచనం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి తగ్గట్టుగా లేదు. హైస్పీడ్ కోరుకునే కస్టమర్ల అవసరాలను తీర్చదు' అని లేఖలో బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం స్పష్టం చేసింది. దేశంలో 4జీ అమలైనప్పటికీ.. ప్రస్తుతం ఉన్న 512 కేబీపీఎస్ వేగం చాలా తక్కువ.

2 ఎంబీపీఎస్‌కు చేర్చాలన్న ప్రతిపాదన చాలా కాలంగా పెండింగులో ఉందని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం ప్రెసిడెంట్ టి.వి.రామచంద్రన్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాలే కాదు, నేషనల్ పాలసీ ప్రకారం కూడా ఈ వేగం తక్కువ అని ఆయన అన్నారు. '4జీ అమలైనప్పటికీ ప్రపంచంలోని మెరుగైన పద్ధతులతో పోలిస్తే సగం కంటే తక్కువగా వేగం ఉంది. టెక్నాలజీ ఏది వాడినా 2 ఎంబీపీఎస్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ స్పీడ్ అందించేలా నెట్‌వర్క్ ఉంటేనే బ్రాడ్‌బ్యాండ్‌గా పరిగణించాలి. కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా బేసిక్, ఫాస్ట్, అల్ట్రా ఫాస్ట్ విభాగాలుగా బ్రాడ్‌బ్యాండ్ అందించాలి. సేవల అభివృద్ధి, వినియోగదార్ల అంచనాలకు అనుగుణంగా తరచూ పరిశీలన జరగాలి. 2 ఎంబీపీఎస్ కంటే వేగం అనే ప్రామాణికం ప్రధాన అవసరం ఇప్పుడు. అధిక నాణ్యత కలిగిన సేవలకై అదనపు మార్గదర్శకాలను ట్రాయ్ చేర్చాలి. 15 ఎంబీపీఎస్ వేగాన్ని ఫాస్ట్ బ్రాడ్‌బ్యాండ్‌గా, 30 ఎంబీపీఎస్‌ను అల్ట్రా ఫాస్ట్‌గా నిర్వచించాలి' అని ఫోరం అభిప్రాయపడింది. గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్, యాపిల్, ఇంటెల్, క్వాల్‌కామ్, జియో, స్టార్, సిస్కో వంటి సంస్థలు ఫోరం సభ్యులుగా ఉన్నాయి.

## కలెక్టరేట్ ఆఫీస్ వద్ద బిజెపి నేతల ధర్నా



**జగిత్యాల్ (ప్రశ్న న్యూస్)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగిత్యాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని చేపట్టిన ధర్నాలో భాగంగా కలెక్టరేట్ ముందు జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీగా బయలుదేరిన బిజెపి నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జగిత్యాల జిల్లా పోలీసులు భారీ బలగాలను కలెక్టరేట్ వద్ద నిలిపింది. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, భోగ శ్రావణి, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు వీరభక్తిని అనిల్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల మహాధర్నాను జయప్రదం చేయండి



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పాలనలో ముదిరాజ్‌లకు జరుగుతున్న అవమానాలు, అన్యాయలతో పాటు ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో ఒక్క టికెట్ కూడా ముదిరాజ్‌లకు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ నేడు(మంగళవారం) గండిమైసమ్మలో మహాధర్నా ద్వారా నిరసన చేపట్టడం జరుగుతుందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు చిన్నంగి వెంకటేశం ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముదిరాజ్ మహాసభ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం సోమవారం గండిమైసమ్మలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశం ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షలు ఓటర్లు ఉన్న ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించకపోవడం దారుణమని, బిఆర్ఎస్ పాలనలో ముదిరాజ్‌లపై ఎన్నోరకాలుగా అవమానాలు, అన్యాయాలు జరుగుతున్నాయని, అందుకు నిరసనగా నేడు ఉదయం 9 గంటలకు గండిమైసమ్మ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి ముదిరాజ్ సోదరులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కోర్వి రాము ముదిరాజ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం దుండిగల్ గ్రామ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, సారెగూడెం అధ్యక్షులు కర్రోళ్ల సత్యనారాయణ, దూలపల్లి అధ్యక్షులు మాస్కురి సాయిబాబా, భౌరంపేట్ అధ్యక్షులు మన్నే బాలరాజు, కొంపల్లి మున్సిపాలిటీ నాయకులు ఆంజనేయులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు నందిగామ సత్యనారాయణ, దుండిగల్ మున్సిపాలిటీ నాయకులు కొల్తూరి మల్లేష్ ముదిరాజ్, డి. పోచంపల్లి అధ్యక్షులు తలారి యాదగిరి ముదిరాజ్, నాయకులు పోతారం మల్లేష్, డి. పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సీనియర్ నేత ముత్తినేని జగదీష్ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ రామంతపూర్ కు చెందిన సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్ జన్మదిన వేడుకలు బిజెపి కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధికి అంకితభావం తో కృషి చేసిన జగదీష్ ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు నేతలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్ రావు,రేపు నరసింహ, దయాకర్ రెడ్డి, కుమారస్వామి, సురేష్ ,మహేశ్వర్ రెడ్డి, వెంపటి శీను, పలుకుల అంజయ్య పటేల్ మంగ గౌడ్ బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మన వార్డు మన ఎమ్మెల్యే



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 14,15, 16 వ వార్డులను సందర్శించిన డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో భాగంగా 15 ,16 వార్డులకు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.

# సైన్స్ బస్సు, సెన్స్ లేక వేగంతో జిహెచ్ఎంసి స్వీపర్ని"ఢీ" మృతి

**- స్పీడ్ బ్రేకర్ లేక పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య - ప్రమాదాలపై విశ్లేషణ చేయని రోడ్ సేఫ్టీ అధికారులు**

**- భారీ వాహనాల ముందు వెళ్లాలంటే ప్రాణం ఉంటుందో పోతుందో తెలియని పరిస్థితి**

**- డ్రైవర్ల నిర్లక్ష్యం తోనే ప్రజల ప్రాణాలు హరి**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రవాణా శాఖ మంత్రి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కలిసి హెవీ వెయికిల్స్ డ్రైవర్ లతో వేగం వల్ల ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ప్రజల ప్రాణాలు పోతున్నాయని గతంలో ట్రాన్స్పోర్ట్ అధికారులు రోడ్డు వారోత్సవాలు పేరుతో పలు అవగాహన తరగతులు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం మొత్తం ఉన్న జాతీయ రహదారులు, గ్రామం నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్ వరకు అంతర్గత రోడ్లు మరమత్తులు చేయడమే కాకుండా మార్గాల ను అభివృద్ధి చేశారు.ఈ నేప ధ్యంలో హైదరాబాద్ మహానగ రంలో రోడ్లు వెడల్పు చేయడ మే కాకుండా రవాణా సౌకర్యా లు కల్పించడంలో ఇటు జిహెచ్ ఎంసి,అటు ప్రభుత్వం సిడిసిపి నిధులతో మరింత రహదారులను,స్కైవేలను ,ఫ్లైఓవర్స్, కాలనీ అంతర్గత రోడ్లును అభి వృద్ధి చేశారు.దినదినాభివృద్ధి అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరం రోడ్డు కూడా అందలా ఎరిసిపోతుం డడం , స్పీడ్ బ్రేకర్లు లేకపోవ డం ప్రమాదాలు కూడా అదే స్థాయిలో చోటు చేసుకుంటు న్నాయి . నిత్యం ఏదో చోట నగరంలో ప్రమాదాలతో లొల్లి తారాస్థాయికి చేరి గొడవకు దారి తీస్తుంది అంటేసంఘటనా స్థలంలో ప్రమాదాలు ఏవిధంగా ఉంటున్నాయో అర్థం అవుతుంది.ఇక కొన్ని సందర్భాల్లో అయి తే ప్రాణాలు కూడా పోతున్న సందర్భాలు లేకపోలేదు.కానీ ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లోప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య సగటున రోజుకు పది పై మాటే అంటున్నాయి గణాం కాలు.ఇక అడపాదడపా సంఘ టనలతో బయటపడే వారి సం ఖ్య అయితే వందల్లోఉంటుంది. ఈ ఉదయం రాం కోఠి ప్రాంతం లో జిహెచ్ఎంసి కి చెందిన పారి శుద్ధ్య కార్మికురాలు సునీత తెల్లవారుజాము నుంచి రహదారిపై విధులు నిర్వహిస్తు న్నారు.పాపం ఉదయాన్నే ఎవ రి మొహం చూసిందో గాని, ఇంతలో ఆ తల్లికి తెలియదు మృత్యువు తనను కబలిస్తుంది అన్న విషయం.అయాన్ ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్స్ కళాశాలకు చెందిన వాహనం టిఎస్07:యూ.ఎఫ్.8094 నెంబర్ గల స్వరాజ్ మాజ్దా వాహనం అతి వేగంగా వచ్చి విధి నిర్వహణలో ఉన్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికురాలు సునీత పాలిట మృత్యువు అ వుతుంది అనుకోలేదు.సంఘటన స్థలానికి చేరుకున్న నారా యణగూడ పోలీసులు అయా న్ ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్స్ కళాశాలకు చెందిన బస్సును సీజ్ చేసి డ్రైవర్ నిఅదుపులోకి తీసుకున్నారు.కేసు నమోదు చేసుకున్న నారాయణగూడ పోలీసులు సునీత మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలిం చారు.ఒకరి నిర్లక్ష్యం ఓకుటుంబ పెద్ద దిక్కును కోల్పోయింది. రోడ్డు ప్రమాదంలో సునీత చనిపోయిన విషయం తెలుసు కున్న సునీత బంధువులు ఉస్మానియా ఆస్పత్రికి చేరుకొని సునీత విగతజీవిగా చూసి మన మధ్యలో ఆ తల్లి లేదని వారి ఆర్తనాదాలు చూసి అంద రినీ కలిచివేసింది.ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు కాలం చెల్లిన వాహనాలను రోడ్డు పై తిరగకుండా, అలాగే వాహనా న్ని



పరిమితికి మించిన వేగంతో నడుపుతే"మోటార్ వెహికల్ యాక్ట్" ప్రకారం శిక్ష పెద్దదిగా ఉండాలని స్పీడ్ బ్రేకర్లను భారీగా ఏర్పాటు చేయాలని నగర ప్రజలు అధికా రులను కోరుతున్నారు.

# ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**- సెప్టెంబర్ ఒకటిన హైదరాబాదులో స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహణ**

**- ఆసరా పింఛన్ బదిలీ మూడు రోజుల్లో పూర్తి చేయాలి**

**- గొర్రెల పంపిణీ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి**

**- గృహలక్ష్మి లబ్ధిదారులు ఎంపిక త్వరగా పూర్తి చేయాలి**

**- దళిత బంధు రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**జగిత్యాల్ (ప్రశ్న న్యూస్)** ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల దివాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్వతంత్ర ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా పింఛన్, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సాయం, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై సీఏ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.

## జగిత్యాలలో ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో చలో మైదాని క్రీడా అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## పోలేపల్లి, కొరిపెల్లి, పెద్ద మంగ్యా తండా నుంచి భారీగా చేరికలు



**పర్వతగిరి :** పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ ఎస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు బిఆర్ ఎస్ లో చేరుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో వారంతా పని చేస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని ప్రతిన బూనుతున్నారు. తాజాగా, పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డోనాల కరుణాకర్, ఎర్ర నర్సయ్యలతోపాటు, తొర్రూరు మండలం పెద మంగ్యా తండా లో వార్డ్ మెంబెర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నంద లు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో వాళ్ళంతా మంత్రి నాయకత్వంలో పని చేస్తామని ప్రతిన బూనారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు.

# పథకం ప్రకారమే

# కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కోవర్టులు

## "కేసీఆర్ సీక్రెట్ ఆపరేషన్"

- కుట్ర రాజకీలతో గెలిచేందుకు కేసీఆర్ భారీ వ్యూహం
- పార్టీ సీనియర్లకు టికెట్లు ఇవ్వకుండా అసమ్మతి పేరున కాంగ్రెస్ లో చేర్చే కుట్రలకు తెరలేపిన కేసీఆర్
- మరోసారి కాంగ్రెస్ ను నిండా ముంచే కుట్రలో కేసీఆర్
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచే కేసీఆర్ కోవర్టులు తిరిగి కాంగ్రెస్ చెయ్యిచ్చికేసీఆర్ పంచన చేరే కుట్రల అమలు.
- కేసీఆర్ కుట్రలు అమలైతే కాంగ్రెస్ అడ్రస్ గల్లంతేనా
- ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిన చేరేందుకు సిద్ధంగా ఉన్న వారిలో కేసీఆర్

**కోవర్టులను కనిపెట్టక పోతే కాంగ్రెస్ కు మళ్ళీ 2018 నాటి పరిస్థితే.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాడు బీఆర్ఎస్ అధినేత సీయం కేసీఆర్ సీక్రెట్ ఆపరేషన్ తో మరో భయంకర రాజకీయ క్రీడకు అంకురార్పణ చేసాడని సమాచారం. మరికొన్ని నెలల్లో రాబోయే ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా ఈ సీక్రెట్ ఆపరేషన్ తో కాంగ్రెస్ పార్టీని గల్లంతు చేసే వ్యూహం రచించే పనిలో ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిలో భాగంగానే బీఆర్ఎస్ లోని కీలక నేతలకు టికెట్ ఇవ్వలేదని, రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టేందుకు పక్క వ్యూహం తో ముందుకు వెళు_న్న కేసీఆర్ వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పసిగట్ట లేకపోతుందని, దీంతో తాను తవ్వుకున్న గోతిలో తానే పడబోతున్న విధంగా కాంగ్రెస్ పరిస్థితి మారనుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయంపై పలువురు చర్చించుకుంటున్నారు.రాజకీయాల్లో ఎప్పుడు ఒకేలా ఉంటె పైకి ఎదగాలేమని సమయాన్ని బట్టి ఆలోచనలు మార్చుకోవాల్సి ఉంటుందనే విషయంలో కేసీఆర్ దిట్ట. ఎప్పుడు ప్రతిపక్షాలను కలుపుకోవాలో ఎప్పుడు పక్కకు పెట్టాలో బాగా తెలుసిన గండరగండడు కేసీఅర్. మునుగోడు ఎన్నికల సమయంలో కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పొట్టుకొని అక్కడ విజయం సాధించారు. ఇక ఇప్పుడు బీఅర్ఎస్ లో కమ్యూనిస్టుల ఊసే లేకుండా ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధపడి సీక్రెట్ ఆపరేషన్ తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది. రెండుసార్లు విజయం సాధించిన కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడమే కాక మెజార్టీ స్థానాల్లో గెలిచి జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఉవ్విళ్ళూరితున్నాడు. అందుకే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల సమరం మొదలుపెట్టారు. మొదట్లో 90 నుండి 100 మందితో కూడిన అభ్యర్థుల జాబితాను ను కేసీఆర్ ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. కానీ కేసీఆర్ మాత్రం అందరికి షాక్ అయ్యేలా ఏకంగా 115 స్థానాలకు సంబదించిన 115 అభ్యర్థులను ప్రకటించి మరో నాల్గు స్థానాల అభ్యర్థులను పెండింగ్ లో పెట్టారు. 2014 లో 63, 2018 ఎన్నికల్లో 88 గెలుచుకున్న గులాబీపార్టీ మొదటిసారి కంటే 25 సీట్లు ఎక్కువే గెలిచిన ఆ తర్వాత కాంగ్రెస్ నుండి12 , టీడిపి నుండి ఇద్దరు , ఇండిపెండెంట్ నుండి ఒక్కక్కరు చొప్పున ఎమ్మెల్యేకు గులాబీ కండువా కప్పాడు. దీంతో ప్రస్తుత ఆసెంబ్లీలో బీఆర్ఎస్ బలం 104 కు చేరింది. ఈసారి గత రెండు సార్ల కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తామన్న కేసీఆర్ ఈసారి 95 నుండి 105 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తామనే దీమాను వ్యక్తం చేస్తున్నాడు. అయితే ఈసారి కూడా సిట్టింగ్ ల వైపే మొగ్గ చూపి పార్టీలోని కీలక నేతలకు టికెట్ ఇవ్వక పోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కీలక నేతలకు టికెట్ ఇవ్వకుండా అసంతృప్తి పేరుతో వారిని కాంగ్రెస్ లో చేర్పించి ఎక్కడైతే బీఆర్ఎస్ తక్కువ ఉందో అక్కడ కాంగ్రెస్ బరిలో నిలిపి కాంగ్రెస్ నుండి గెలిచినా తర్వాత మళ్లీ బీఆర్ఎస్ లో చేర్చుకోవాలని కేసీఆర్ ప్లాన్ చేసాడని విశ్వాసనీయ సమాచారం.దీనిలో భాగమే చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ టికెట్ పొందిన బాల్క సుమన్ చేసిన వాఖ్యలే దీనికి తార్కాణం. నియోజకవర్గంలో తిరిగే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులను, నాయకులను ఎవ్వరు ఏం అనవద్దని వారంతా తమవాళ్లే అని మేమే కొంత మందిని ఎంపిక చేసి కాంగ్రెస్ లోకి పంపామని వారంతా బీఆర్ఎస్ కోసమే పనిచేస్తారని, కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచినను తిరిగి బీఆర్ఎస్ లోకే వస్తారు చెప్పుతు ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాలని కార్యకర్తలకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఇది కేసీఅర్ గేమ్ లోభాగమే అని సంచలన నిజాన్ని బయట పెట్టారని తెలిసింది. అయితే బాల్కసుమన్ చెప్పిన అంశాన్ని ఏ మాత్రం లైట్ తీసుకోవద్దని పలువురు కాంగ్రెస్ నాయకులు గట్టిగానే హెచ్చరిస్తున్నరు.ఇటీవల కేసీఆర్ అసెంబ్లీ కి పోటీచేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన సందర్భంగా ఆయన వెనుకనే బాల్క సుమన్ ఉన్నారు. కేసీఆర్ ఆ జాబితాతో పాటు పలు కీలక అంశాలపై మాట్లాడారు. అయితే ఈ వ్యూహంలో బాల్కసుమన్ కూడా ఉన్నాడని కేసీఅర్ చేసేవన్ని బాల్కసుమన్ చెప్తున్నాడని కాంగ్రెస్ లోకి కేసీఆర్ కోవర్టులను పంపాడని కాంగ్రెస్ అధిష్టానం గమనించాలని కాంగ్రెస్ అభిమానులు కోరుచున్నారు.

దీనిని పెడచెవిన పెడితే మరోసారి కాంగ్రెస్ పార్టీ బొక్క బోర్లా పడుతుందని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచి బీఆర్ఎస్ లో ఎలా చేరారో మళ్లీ ఈసారి కూడా అలాగే అవుతుందని వారంతా వాపోతున్నారు. మరి ఇదు వరకే కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ కోవర్టులు ఎవరో, త్వరలో చేరబోయే వారు కేసీఅర్ కోవర్టులేనా అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్ధారించుకోవాల్సి ఉంది. అయితే కేసీఆర్ మొదలు పెట్టిన ఈ ఆపరేషన్ కుట్రలను బహిర్గతం చేసి కోవర్టుల తోకలు కట్ చేసి కుట్ర పూరిత రాజకీయాలకు తెరలేపిన కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పితీరాలని ప్రజలు కోరుతున్నారు.

## దళిత వైద్యురాలిపై దౌర్జన్యం చేసిన

# వారిపై చర్యలు తీసుకోవాలి

- దళితుల ఓట్లతో గెలిచి దళితులనే అవమానిస్తారా?
- ఈ సంఘటనను సీఎం జగన్ దృష్టికి తీసుకు వెళతాం
- దళిత సంఘాల నాయకుల హెచ్చరిక

**రాజమహేంద్రవరం :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండల కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దాసి లావణ్యపై వైకాపా నాయకులైన జెడ్పిటిసి పేపకాయల రాంబాబు,ఎంపిటిసి సుంకర అప్పారావు,కొల్లాటి ఇజ్రాయిల్ దౌర్జన్యానికి దిగి దుర్భాషలాడి అవమానించడాన్ని దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.దళితుల ఓట్లతో గెలిచిన సంగతి మర్చిపోయి విధినిర్వహణలో ఉన్న వైద్యురాలిని అవమానించారని మండిపడ్డారు.కాపు సామాజిక వర్గానికి చెందిన పేపకాయల రాంబాబు, సుంకర అప్పారావు,సర్పంచులకు దళితులంటే అంత చులకనా అని ప్రశ్నించారు.తాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం కాదని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, కొందరు సర్పంచుల తీరును తప్పుపడుతూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ(మాల),ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ చిడిపి స్టాలిన్ మాదిగ, ఎఐఎం నాయకుడు తాటిపాక రత్నం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి,జై భీమ్ దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చోళ్ళ రాజు, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి కాత్రు రాజు,తొర్లపాటి సునీల్,కస్సే ఆనందరావు,వరదా నాగేశ్వరరావు,సోమబత్తుల విజయకుమార్ తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ సంఘటన గురించి తెలియజేస్తూ రంగంపేట మండల కేంద్రం ప్రజా పరిషత్తు కార్యాలయంలో డాక్టర్ లావణ్య సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారని అదే సమయంలో స్థానిక పిహెచ్సి నుండి స్టాఫ్ నర్స్ శశికళ ఆరోజు సుమారు 10 గంటల 20 నిమిషాలకు డాక్టర్ లావణ్య కు ఫోన్ చేసి కోటపాడు గ్రామానికి చెందిన సరుగూరి అబ్బులు పాముకాటుకు గురయ్యారని వైద్య సేవలు అందించాలని కోరుతున్నారని సమాచారం అందించడంతో స్థానిక ఎంపీడీవో శ్రీరామరాజుకు డాక్టర్ లావణ్య తెలియజేసి పర్మిషన్ తీసుకొని ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న సరుగూరి అబ్బులకు వైద్య సేవలు అందించడానికి వెళ్తున్న నేపథ్యంలో జడ్పిటిసి రాంబాబు,ఎంపీటీసీ అప్పారావు,కొల్లాటి ఇజ్రాయిల్ అనువారు సర్వసభ్య సమావేశం పూర్తిగా కాకుండా బయటికి వెళ్లడానికి వీల్లేదని అడ్డగించారని వివరించారు. జరిగిన సంఘటనను తెలియచేసినా కానీ డాక్టర్ లావణ్య తో వాగ్వివాదానికి దిగి దుర్భాషలాడుతూ,అవమానించి, మానసికంగా వేధించటం సరికాదని హితవు పలికారు.

వైద్యవృత్తిలో ఉండేవారు రోగి ప్రాణాలు కాపాడడమే తమ ప్రధమ కర్తవ్యంగా,బాధ్యతగా భావిస్తారని తెలియదా అని దళిత నాయకులు ప్రశ్నించారు. సకాలంలో వైద్యం అందక పాముకాటుకు గురైన వ్యక్తి ప్రాణం పోతే వైద్యురాలు అందుబాటులో లేరని ఇదే నాయకులు నెపం ఆమెపై వేస్తారని గుర్తు చేశారు.అలాంటి పరిస్థితుల్లో వైద్య సేవలు అందించడానికి వెళ్తున్న డాక్టర్ లావణ్య పై వైకాపా నాయకులు దౌర్జన్యానికి దిగడం,అధికారం తమ చేతుల్లోనే ఉంది కదా అని దళిత మహిళా డాక్టర్ పైనే అక్రమంగా కేసులు బనాయించడం మంచిపద్ధతి కాదని కోరుకొండ చిరంజీవి,చోళ్ళ రాజు,చిడిపి స్టాలిన్ మండిపడ్డారు.జరిగిన సంఘటనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళుతున్నట్లు దళిత నాయకులు చెప్పారు. సీఎం జగన్ తక్షణమే స్పందించి సమాజంపై, కనీస ప్రజల రక్షణ బాధ్యతలేని ఇలాంటి నాయకులపై కఠిన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.దళిత ఓట్లతోనే నియోజకవర్గంలో అధికారాన్ని చేపట్టి దళితులపైనే దౌర్జన్యాలకు దిగేటట్లుగా తమ నాయకులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని అన్నారు.మహిళా డాక్టర్లపై దౌర్జన్యానికి దిగుతూ పేషెంట్లు ఏమైపోయినా పర్వాలేదు అంటూ బహిరంగంగానే ప్రగల్బాలు పలుకుతున్న నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలో వస్తాయని హెచ్చరించారు. డాక్టర్ లావణ్య ను సస్పెండ్ చేసినా,ఇతర చర్యలు తీసుకున్నా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# ఏసీబీ వలలో ఏపీపీ



**మచిలీపట్నం** కృష్ణాజిల్లా కోర్టు ప్రాంగణంలో ఏసీబీ దాడులు జరిపింది. రూ.90 వేలు లంచం తీసుకుంటూ ఎక్సైజ్ కోర్టు ఏపీపీ విజయలక్ష్మి, కానిస్టేబుల్ బాలకృష్ణ ఇద్దరూ ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. ఏసీబీ ఎఎస్పీ స్నేహిత నేతృత్వంలో ఏసీబీ డీఎస్పీలు శ్రీనివాస్, శరత్ దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ ఎఎస్పీ స్నేహిత వెల్లడించారు.

## ల్యాండ్ పూలింగ్‌లో మంత్రి గుడివాడ హస్తం

**అనకాపల్లి** అనకాపల్లి మండలం ల్యాండ్ పూలింగ్ లో ఇన్సైడర్ ట్రేడింగ్ జరిగిందనీ, దీనికి ప్రధాన సూత్రధారి మంత్రి గుడివాడ అమర్నాథ్ అనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.ల్యాండ్ పూలింగ్ బాధిత రైతుల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని అనకాపల్లి రెవెన్యూ అధికారులు రైతులకు కాకుండా వైకాపా నాయకులకు డ్రాలు తీసి ప్లాట్లను కట్టబెడుతూన్నారని ఆరోపించారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ కనుసన్నల్లోనే అధికారులూ పనిచేస్తున్నారాణి ఆరోపించారు.

వారం రోజుల్లో రైతులకు న్యాయం చేయకుంటే కలక్టర్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తాం అనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు బాధిత రైతులతో కలిసి నిరశన తెలియజేశారు.అంతకుముందు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కీ వినతి పత్రం అందజేశారు.ల్యాండ్ పూలింగ్ లో జరిగిన ఇన్సైడర్ ట్రేడింగ్ పై అఎఅ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ జిల్లా కలెక్టర్ నీ కోరారు. అనకాపల్లి మండలంలోని 13గ్రామాల్లో సుమారు 11వేల ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కోసం రైతుల దగ్గర నుండి తీసుకున్నారని ఇప్పుడు ప్రత్యామ్నాయ ప్లాట్లను అడిగితే సంవత్సరాల తరబడి తిప్పుతున్నారు అని అన్నారు. 2, 3దశలలో ల్యాండ్ పూలింగ్ ప్రతి గ్రామంలో అర్హుల జాబితాలో భూముల లేని వైకాపా నాయకుల పేర్లు రెవెన్యూ అధికారులు చేర్చారని, మంత్రి గుడివాడ అమర్నాథ్ అండతో ఇప్పుడు వారికీ విలువైన ప్రత్యామ్నాయ ప్లాట్లను కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దీనిపై అనకాపల్లి డివిజన్ అధికారులూ కాకుండా ఇతర డివిజన్ అధికారులను విచారణకు నియమించాలని కోరారు. అంతేకాకుండా కశింకోట మండలం, బయ్యవరం రెవెన్యూ విస్సన్నపేట సర్వే నంబర్ 195-2 భూములను ఒకసారి వచ్చి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ నీ కోరారు. పలుమార్లు విస్సన్న పేట భూ కుంభకోణంపై పిర్యాదు చేసినా చర్యలు చేపట్టలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే

# మరో బషీర్ బాగ్ ఉద్యమంతప్పదు

**బద్వేలు** బద్వేల్ సీఐటీయూ కార్యాలయంలో సోమవారంబషీర్ బాగ్ విద్యుత్ పోరాటం 23సంవత్సరాలు అయినసందర్భానీగ పోరాటంలో అమరులైన రామక్రిష్ణ,బాలస్వామి,విష్ణు వర్ధన్ రెడ్డి లకు నివాళి అర్పించారు

అనంతరం వారు మాట్లాడుతూ అనాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలమీద విపరీతంగా విద్యుత్ భారలుమోపిందని దానికి వ్యతిరేఖంగా వామపక్షాలు హైదరాబాద్ నగరంలో వేలాదిమందితో ప్రదర్శన నిర్వహిస్తే అప్పటి ప్రభుత్వం విచక్షణ రహితంగా కాల్పులు జరిపి రామక్రిష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి,బాల స్వామి లను పొట్టన పెట్టుకుందని వందలాది మంది, గాయాల పాలయ్యారు వారు అనంతరం జరిగిన ఎన్నికలోతెలుగుదేశంప్రభుత్వం ఓటమి పాలైందని వారు గుర్తు చేశారు,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బిజెపికేంద్రప్రభుత్వం కూడబలుక్కుని ప్రజలమీద విద్యుత్ చార్జీలు,నిత్యావసరవస్తువుధరలను పెంచిందని వారు విమర్శించారు,ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు జీవించడానికి అనేకఅవస్థలుపడుతున్నారని బషీర్ బాగ్ ఉద్యమస్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద మరోపోరాటానికి పడాలని వారు పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో సిపిఎంటౌన్ కార్యదర్శి ఎశ్రీనివాసులు సభ్యులు నాగార్జున,షరీఫ్,గుర్రయ్య, అంజి,సురేంద్ర మరియు ఇతర ప్రతినిధులు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు అన్వేష్,శివ కుమార్ మరియు ఇతర సంఘాల నేతలు బుజ్జమ్మ, నరసయ్య,సన్నయ్య,గంప సుబ్బారాయుడు, బాషా,పుల్లయ్య,వెంకటయ్య,గ్రాసమ్మా, చెప్పలి సుబ్బారాయుడు, ఐద్వా సంగం ఆనంతమ్మ,మోక్షమ్మ తదితరులు.పాల్గొన్నారు

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**తుగ్గలి** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో మండలాధికారులు చేపట్టిన మొదటిరోజు "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలొ ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాచప్ప,వైకాపా నాయకులు మోహన్ రెడ్డి,ఉమా మహేశ్వరరెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ ఛాంద్ బాష లు ఆమెకు గజమాల వేసి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా ఎమ్మెల్యే దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం"గడప గడపకు మనప్రభుత్వం"కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి నవరత్నాలు పథకం ద్వారా ఎవరెవరు ఎంత లబ్ధి పొందారో ప్రభుత్వం ముద్రించిన కరపత్రాల ద్వారా లబ్దిదారులకి వివరించారు.ఈ కార్యక్రమం లో యంపిడిఓ సావిత్రి,డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్,వైకాపా నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి,వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుగ్గలి మోహన్ రెడ్డి, రాంపల్లి నాగభూషణం రెడ్డి,రాంకొండ సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు అద్దంకి ఎర్రనాగప్ప, రాంపల్లి సర్పంచ్ మణింద్ర,వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ టియండి హుస్సేన్,మండల కన్వీనర్ జిట్టా నగేష్,మండల సచివాలయాల కన్వీనర్ శబాష్పురం హనుమంతు,సెక్రటరీ శివ,వీఆర్వో నాగేంద్ర,సచివాలయ సిబ్బంది,వైకాపా కార్యకర్తలు నరసింహులు,సురేష్ పలువురు మండలానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద స్వామివారి ఆలయంలో

# భక్తుల సందడే సందడి

- బారులు తీరిన వాహనాలు

**కౌతాళం** ఉరుకుంద లో వెలసిన (ఊరుకుంద) ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీ శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం రెండవ శ్రావణ మాస సోమ వారం విశేష దినోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కోరిన వారికి కోరికలు నెరవేర్చే కొలిచే కొంగు బంగారం ఈరన్న స్వామి. భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షం స్వామి వారి విశేష దినోత్సవన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ ను పూలు వెండి ఆభరణాలు తో అలంకరించారు. ఉదయం ఏడు గంటల సుప్రభాత సేవ నుంచి రాత్రి ఏడు గంటల వరకు మంగళ హారతి నిర్వహించరు. ప్రత్యేక రుసుము చెల్లించి అనుమతి పొందిన భక్తుల సమక్షంలో ఎనిమిది నుంచి పది వరకు అవినేటి మండపంలో స్వామి వారికి పంచామృత అభిషేకలు సాయంత్రం ఆరు నుంచి ఏడూ వరకు ధ్వజ స్థంభం వద్ద ప్రకరోత్సవాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి మహా నైవేద్యాన్ని సమర్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శననికి వచ్చిన భక్తలకు అన్ని రకాల వసతులు ఆలయ అధికారులు కల్పించారు.దర్శన భాగ్యం ఉదయం 7 నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఉండటం వల్ల అధిక సంఖ్యలో భక్తులు దర్శన భాగ్యం చేసుకున్నారు. భక్తులు దేవుని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు అన్ని వసతులు కల్పించరు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది పగడ్బందీగా విధి నిర్వహణలు నిర్వహించారు.

# రాయలసీమ కి రావాల్సిన నీళ్లు, నిధులు కై పోరాడతాం


**కర్నూల్** ఆర్ పి ఎస్ ఎఫ్ రాయలసీమ కి రావాల్సిన నీళ్లు, పరిశ్రమలు, నిధులు కై పోరాడతాం అని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తలు మరియు విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ రాయలసీమ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్స్ ని పూర్తి చేసి పంటలకి నీరు అందించాలని, ముఖ్యంగా కర్నూల్ జిల్లాలో ఉన్న ప్రాజెక్ట్లు వెధవతి, గుండ్రేవుల, పులికనుమ, ఆర్ డి ఎస్ కుడి కాలువ పూర్తి చేస్తే జిల్లాలో నీటి సమస్య ఉండదు అని అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులు కు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు రాయలసీమ పై ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రాజెక్ట్లు, పరిశ్రమలు ఏర్పాటు చేసి రాయలసీమ ని అభివృద్ధి చేయాలి డిమాండ్ చేశారు. అనంతరం నూతన డివిజన్ కమిటీ ను ఎన్నుకోవడం జరిగింది. డివిజన్ అధ్యక్షులు చిన్న, కార్యదర్శిలు ఆకాష్,నరేష్, ఉపాధ్యక్షలు గా జాకీర్, కార్తీక్ , బడేసాబ్ సభ్యులు గా అప్సర్, వంశీ, మహబూబ్, ఖాసీం, నవీన్ ఎన్నుకోవడం జరిగింది.

# కార్మికులు నిరసన ప్రదర్శన

**విశాఖపట్నం** కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విశాఖలోని కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇం దులో భాగంగా నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని, కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ వంటి సౌక ర్యాలు లేకుండా చేయాలని చూస్తున్నా రని అన్నారు. ఈ నిరసన ప్రదర్శన ద్వారా కార్మికుల యొక్క చట్టాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రదర్శ నగా కలెక్టరేట్ కు వెళ్లడం జరుగు తుందన్నారు.

## రాహు కేతు పూజల్లో

# తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి



**తిరుపతి** జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం శ్రీకాళహస్తిశ్వరాలయం కు విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కార్యనిర్వణ అధికారి కే.వీ సాగర్ బాబు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ , శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించారు.అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధానం వేద పండితుల ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని ,తీర్థ ప్రసాదాలను శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు ,ఆలయ అధికారులు అందజేశారు

ప్రజాప్రశ్న



## బీజేపీ తీరుపై క్షేత్రస్థాయిలో పలు అనుమానాలు

సన్నద్ధమవుచున్న సమయంలో బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించడంతో పార్టీ గ్రాఫ్ పడిపోవడానికి కారణమైందని కొందరు ఎమ్మెల్యేల దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం.పార్టీకి పట్టున్న నియోజకవర్గాల్లో ప్రస్తుతం పోటీ చేయాలనుకుంటున్న నేతల బలం ఏంటీ ? అలాగే స్థానికంగా నాయకుల పని తీరు, నాయకుల మధ్య సమన్వయం ఎలా ఉందనే అంశాలను పలువురు ప్రస్తావించినట్టు తెలిసింది.పార్టీ సంస్థాగతంగా అక్కడక్కడ బలంగా లేకపోవడం, బూత్ కమిటీలతో సహా ఆయా కమిటీలు పూర్తిస్థాయిలో నియమించకపోవడం, పాటు ఆయా నియోజకవర్గ స్థాయిల్లో నాయకుల మధ్య సమన్వయ సమస్యలు, తదితర అంశాలతో పాటు తొమ్మిదేళ్ల మోదీ పాలనలో దేశం, రాష్ట్రం సాధించిన ప్రగతి, రాష్ట్రానికి, వివిధ వర్గాలకు చేకూరిన ప్రయోజనాలు, కేంద్ర పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీయ డంతో పాటు రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై ప్రజల నుంచి సమాచారం సేకరించారు మరి దీనిపై అధిష్టానం నిర్ణయమేంటో వేచి చూడాల్సిందే.

## ఏం జరుగుతోంది.? ప్రతికారమా.?

దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టులో రోజువారీ విచారణ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ విద్యా విభాగానికి చెందిన లెక్చరర్ హూర్ అహ్మద్ భట్ కూడా ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఆగస్టు 24 నాటి విచారణకు ఆయన కూడా హాజరయ్యారు. లా డిగ్రీ పూర్తిచేసి పట్టా కలిగిన భట్ తన పిటిషన్‌పై స్వయంగా ఆయనే వాదనలు వినిపించారు. అయితే, ఆ మర్నాడే భట్ అనూహ్యంగా సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు ఆగస్టు 25న జమ్మూ కశ్మీర్ విద్యా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన జమ్మూ కశ్మీర్ సివిల్ సర్వీస్ నిబంధనలు, జమ్మూ కశ్మీర్ ప్రభుత్వ ఉద్యోగుల నియామావళిని, రాష్ట్ర ప్రభుత్వ సెలవు నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సస్పెండ్ చేసినట్టు తెలిపింది.దీంతో సోమవారం నాటి విచారణ సందర్భంగా.. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. “లెక్చరర్ అహ్మద్ భట్ రెండు రోజులు సెలవు తీసుకుని విచారణకు వచ్చి వాదనలు వినిపించారు. తిరిగి వెళ్లగానే ఆయన సస్పెండ్ అయ్యారు” అని ధర్మాసనానికి సిబల్ తెలిపారు. ఈ విషయాన్ని సీజేఐ ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. ఆయనను ఎందుకు సస్పెండ్ చేశారో తెలుసుకోవాలని ఏజీ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాలను ఆదేశించింది.“మిస్టర్ అటార్నీ జనరల్ ఈ కోర్టు ముందు వాదనలు వినిపించిన వ్యక్తిని సస్పెండ్ చేశారా? ఇలా జరగడమేంటి దీనిపై వెంటనే జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో మాట్లాడండి. పూర్తి వివరాలు సమర్పించండి’ అని ఏజీ, ఎస్‌జీలకు కోర్టు స్పష్టం చేసింది. దీనికి ఎస్‌జీ తుషార్ మెహతా స్పందిస్తుంది. లెక్చరర్ సస్పెన్షన్ వెనుక పలు కారణాలు ఉన్నాయని తెలిసింది. ఆయన తరచూ విభిన్న కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఆ వివరాలన్నీ కోర్టుకు సమర్పిస్తాం అని తెలిపారు.‘మరేదైనా కారణం ఉంటే సస్పెండ్ చేయడం ఎందుకు.? ఖచ్చితంగా ఇదిసరైనది కాదు’ అని ఈ సందర్భంగా ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ ఎస్కే కౌల్ అన్నారు. మరో న్యాయమూర్తి బీఆర్ గవాయ్ ఇది ప్రభుత్వ ప్రతీకార చర్యగా అనిపిస్తోందన్నారు. ‘న్యాయస్థానానికి వచ్చారని అలా జరిగితే అది ప్రతీకార చర్యే ఇలాంటి చర్యలకు పాల్పడితే స్వేచ్ఛ ఏమవుతుంది’ అని వ్యాఖ్యానించారు.

## ఎన్టీఆర్ శతజయంతి స్మారక నాణెం విడుదల

సభ్యులు, ఎంపీలు, సినీ, రాజకీయ రంగాల్లో ఆయనతో కలిసి పనిచేసిన సన్నిహితులు హాజరయ్యారు. నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రూ. 100 నాణేన్ని ముద్రించిన సంగతి తెలిసిందే.ఎన్టీఆర్ స్మారక నాణెంను విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. నందమూరి తారక రామరావు శతజయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను అన్నారు. భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు ఎంతో ప్రత్యేకమని రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఆయన నటన అద్భుతం అన్నారు. ఎన్టీఆర్ రామాయణ ,మహాభారతాలకు అనేక పాత్రలలో జీవించారని మనుషులంతా ఒక్కటే అనే సందేశాన్ని తమ సినిమాల్లో ఇచ్చారన్నారు. పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉండరన్నారు పురందేశ్వరి. మహిళకు ఆస్తిలో హక్కు కల్పించింది ఎన్టీఆర్ అని.. తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీఆర్ ఒకతరం హీరో మాత్రమే కాదని.. అన్ని తరాలకు ఆదర్శ హీరో అని పురందేశ్వరి కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. అయితే ఈ కార్యక్రమానికి జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు హాజరుకాలేదు. తారక్ దేవర సినిమా షూటింగ్ కారణంగా వెళ్లలేకపోయారని చెబుతున్నారు. కళ్యాణ్‌రామ్ కూడా కొన్ని అనివార్య కారణాలు వల్ల హాజరుకాలేకపోయినట్లు చెబుతున్నారు.

## చంద్రబాబుకు సొంత కొడుకుపై నమ్మకం లేదు

**నగరి** (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం ఏ గడ్డి అయినా తింటారని ఘాటు వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. 28 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి అయ్యారని మూడుసార్లు సీఎంగా పని చేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి పేరు చెబితే ఒక్క పథకమైనా కనిపిస్తుందా అన్నారు. సీఎం జగన్ చిత్తూరు జిల్లా నగరిలో జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల చేశారు. ఏప్రిల్%--%జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించి 9,32,235 మంది విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించారు. రూ.680.44 కోట్లను 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. అనంతరం జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని వ్యక్తి చంద్రబాబు అధికారం కోసం బాబు ఎంతకైనా తెగిస్తాడన్నారు. ఎవరికీ పిల్లనిచ్చిన మామను కూడా వెన్నుపోటు పొడిచారని ఎన్టీఆర్ చావుకు కారణమైన వ్యక్తి.. ఆయన ఫోటోకే దండం పెడతారు. ఎన్టీఆర్ నాణెం విడుదల కోసం ఢిల్లీ కూడా వెళ్లారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఢిల్లీలో సీఈసీని కలుస్తారట దొంగ ఓట్లు ఆయనే సృష్టించి మన మీద ఫిర్యాదు చేయడానికి ఢిల్లీ వెళ్లారన్నారు. రాష్ట్రంలో దొంగ ఓట్లను తొలగిస్తుంటే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు ప్రతి అడుగు కుట్రలు, కుతంత్రాలేనన్నారు. రెచ్చగొట్టి గొడవలు పెట్టి శవరాజకీయాలు చేయాలన్నదే ఆయన ఉద్దేశం. పుంగనూరులో కావాలనే పోలీసులపై రాళ్లు రువ్వించారని.. పోలీసులపై కర్ర, బీరు సీసాలతో దాడి చేయించారన్నారు. ఓ పోలీస్‌కన్ను కూడా పోగొట్టారన్నారు. పుంగనూరులో అల్లర్లు సృష్టించి పోలీసులపై దాడి చేశారని దుయ్యబట్టారు. ఇంత దారుణమైన అబద్ధాలు చెప్పగలిగే వ్యక్తి ఎవరూ లేరని అన్నారు. సొంత కొడుకు మీదే చంద్రబాబుకు నమ్మకం లేదని అందుకే దత్తపుత్రుడికి ప్యాకేజీ ఇచ్చి అరువు తెచ్చుకున్నారన్నారు సీఎం జగన్. చంద్రబాబు జీవితమంతా వెన్నుపోట్లు, అబద్ధాలు, మోసాలు. కుట్రలు, కుతంత్రాలనే నమ్ముకుని రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనుకూల మీడియా ద్వారా అబద్ధాలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు సీఎం జగన్. ఎన్నికలప్పుడే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశారని ప్రజలు నరకం చూపించారని అన్నారు. అప్పట్లో పాలన దోచుకో, పంచుకో తినుకో అన్న విధంగా ఉండేదని విమర్శించారు.ప్రతి పేద కుటుంబానికి మంచి జరగాలనే ఆలోచన చేశామన్నారు ముఖ్యమంత్రి. తల్లిదండ్రులు పేదరికం పిల్లల భవిష్యత్తుకు అడ్డురాకూడదని.. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదనే విద్యా దీవెన తీసుకొచ్చామన్నారు. నాలుగేళ్ల కాలంలో ఈ పథకం ద్వారా రూ. 11 వేల మూడు వందల కోట్లు జమ చేశామన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలు అమలు చేశామన్నారు. అమ్మ ఒడి ద్వారా ప్రతి విద్యార్థికి రూ. 15 వేల అందించామని తెలిపారు. స్కూళ్ల ప్రారంభించే నాటికే విద్యాకానుక అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం అమలు చేస్తున్నామని అలాగే విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో బోధన అందిస్తున్నామన్నారు. ఒకవేళ విద్యాసంస్థల్లో అక్రమాలుంటే 1902కు కాల్ చేయాలని తెలిపారు. నాడు-నేడు కింద ప్రభుత్వ స్కూల్ రూపురేఖలు మార్చామని మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్‌తో పాఠాలు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు కూడా ఇస్తున్నామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నామని గుర్తు చేశారు. రోజుకో మెనూతో ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం ప్రభుత్వ స్కూళ్లలో క్లాస్ రూమ్‌లను డిజిటలైజేషన్ చేశామన్నారు. స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్. డిసెంబర్ నాటికి మరో 33 వేల క్లాస్‌రూమ్‌లు డిజిటలైజేషన్ చేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ పర్యటనలో నగరిలో సుమారు రూ.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూడా సీఎం జగన్ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు.

## మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు షాక్

కొట్టేయాలంటూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కాగా ఈ అంశం మీద విచారణ చేపట్టిన హైకోర్టు ఎమ్మెల్యే గదరి కిషోర్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. సాక్షుల లిస్ట్ ఫైల్ చేయాలంటూ ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ ను సెప్టెంబర్ 4కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగులకే మరో ఛాన్స్ ఇస్తూ గులాబీ అధినేత అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో గాదరి కిశోర్ కూడా ఒకరు. తుంగతుర్తి నుంచి మరోసారి బరిలో నిలబడనున్న నేపథ్యంలో హైకోర్టు రూలింగ్ ఇవ్వటం ఇప్పుడు నియోజకవర్గంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గాదరి కిషోర్ మీద కూడా అనర్హత వేటు పడే ఛాన్స్ ఉందన్న చర్చ మొదలైంది. ఓవైపు రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు త్వరలో జరిగే ఎన్నికల కోసం కసరత్తు ప్రారంభించగా ఈ సమయంలోనే ఇటు వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుండటం ఆ పార్టీ శ్రేణుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. అయితే ఎన్నికలు మూడు నెలల్లో జరగనుండగా ఇప్పుడు అనర్హత వేటు పడినా పెద్దగా ప్రభావం పడే అవకాశం ఉండదని ఎలాగూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచి సత్తా చాటుతామంటూ సదరు ఎమ్మెల్యేలు చెప్పుకొస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టును ఆశ్రయించి అనర్హత పై స్టే తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

## పదవీ కాలం ముగిసే వరకు మాత్రమే బీఆర్ఎస్‌లో ఉంటా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తాను మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తానని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ స్పష్టం చేశారు. తనను బీఆర్ఎస్ పక్కన పెట్టిందని ఎమ్మెల్యే పదవి కాలం ముగిసే వరకూ ఆ పార్టీలోనే ఉంటానని చెప్పారు. కాంగ్రెస్ నుంచే వచ్చా మళ్లీ కాంగ్రెస్‌లోకే వెళ్తానన్నారు. మాట్లాడాల్సిన సమయం వచ్చినప్పుడు ఖచ్చితంగా మాట్లాడతానని చెప్పారు. పన్నెండేళ్లుగా రాజకీయాల్లో ఉన్న తనను బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలంటే ఏదో ఒక గొడుగు కిందకు వెళ్లకతప్పదని ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీరా రేఖా నాయక్ వ్యాఖ్యానించారు. దీంతో త్వరలోనే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు స్పష్టమవుతోంది.ఆమె భర్త ఇప్పటికే రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో పార్టీ మారే విషయంలో ఎమ్మెల్యే రేఖా నాయక్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రేఖా నాయక్.. కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ టికెట్‌కు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఆ పార్టీ పెద్దలతో చర్చలు కూడా జరుపుతున్నారు.కాగా, కేసీఆర్ ఇటీవల ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాలో ఖానాపూర్ సీటు జాన్సన్ నాయక్‌కు ఇచ్చారు. అయితే, ఖానాపూర్ బీఆర్ఎస్ టికెట్ పొందిన జాన్సన్ నాయక్ క్రిస్టియన్ అని.. ఎస్టీ కాదని రేఖా నాయక్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ టికెట్ తనదేనని చెబుతున్నారు. మరోవైపు, కాంగ్రెస్ నేతలతోనూ టచ్‌లో ఉంటున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాత్రం ఆదిలాబాద్ ఎంపీ లేదంటే ఆసిఫాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పినట్లు సమాచారం. వీటిలో ఏదో ఒక స్థానాన్ని డిసైడ్ చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. కానీ, తనకు ఖానాపూర్ టికెట్ కావాలని రేఖా నాయక్ పట్టుబడుతున్నారు. కాగా, ఆసిఫాబాద్ నుంచి ఇప్పటికే రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన కూడా ఆ స్థానం నుంచి పోటీ చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. రాజకీయ భవిష్యత్ కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నామంటున్నారు. ఇద్దరం పోటీలో ఉండాలన్నదే తన ఆలోచన అని శ్యామ్ నాయక్ అనుచరులతో చెబుతున్నట్లు తెలిసింది.

## ప్రజల డేటా ప్రైవేటు సంస్థలకు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్నికల కమిషనర్‌ని కలిసేందుకు చంద్రబాబు ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా చంద్రబాబు సోమవారం (ఆగస్టు 28) మధ్యాహ్నం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను కలిశారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున అధికార వైఎస్ఆర్ సీపీ నాయకుల రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఎన్నికల యంత్రాంగం స్వతంత్రంగా పనిచేయడానికి వీలుపడడం లేదని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను విడుదల చేయడానికి ఎన్నికల సంఘం చర్యలు ప్రారంభించాలని కోరారు. 2024లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా ఈసీ తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఇప్పటికే 60 లక్షలకు పైగా ఓట్లను వైఎస్ఆర్ సీపీ నేతలు తొలగించారని చంద్రబాబు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వైఎస్ఆర్ సీపీ నేతల ఒత్తిళ్ల వల్లే ఓట్లను తొలగిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ మొత్తం ఏపీకి వచ్చి పరిస్థితులను పరిశీలించాలని ఈసీని కోరినట్లుగా చెప్పారు. తాము ఇచ్చిన డేటాను విశ్లేషించి, ఎన్నికలు సజావుగా జరిగేలా ఎలాంటి మోసం జరిగేందుకు వీలు లేని ఒక మెకానిజాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినట్లుగా చంద్రబాబు వివరించారు. “అవసరమైతే హైపవర్ కమిటీని, వేరే రాష్ట్రాల నుంచి అబ్జర్వర్లను ఏర్పాటు చేయాలని సూచించాం. రిమోట్ టెక్నాలజీ ద్వారా ఓట్లను తొలగిస్తున్నారు. బోగస్ ఓట్లు చేరుస్తున్నారు. ఈ డేటా అంతా ప్యూరిఫై అయ్యాకే ఎన్నికలకు పోవాలని తేల్చి చెప్పాం. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఓటర్ల పేర్లు, డోర్ నెంబర్లు, గ్రామాల వివరాలను ఈసీకి అందించాం. వ్యక్తిగత డేటాను వాలంటీర్లకు ఇస్తున్న విషయాన్ని వారికి చెప్పాం. ఓటర్ల వ్యక్తిగత డేటాను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారు” అని చంద్రబాబు మాట్లాడారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి సరికొత్త ప్రతిపాదన పెట్టానని చంద్రబాబు అన్నారు. ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానించాలని ఆయన ఈసీని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఆధార్ కార్డును ఓటర్ కార్డును అనుసంధానిస్తే తాను సంతోషిస్తానని మీడియాతో చంద్రబాబు అన్నారు. తద్వారా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని, నకిలీ ఓట్లను నిరోధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పార్టీ ఓట్లను తొలగించాలన్న అలోచన, ఇంతవరకు ఏ పార్టీకి రాలేదని అన్నారు. వైసీపీ చాలా దారుణాలు చేసిందని, వాటన్నింటిని సాక్ష్యాధారాలతో ఈసీకి సమర్పించామని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడుతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తనపై దాడిచేసి తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని తెలిపారు. టీడీపీ ఓట్లను భారీ ఎత్తున తొలగించారన్న చంద్రబాబు.. ఓటర్ల జాబితాలో వైసీపీ అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. మరోవైపు, చంద్రబాబు ఫిర్యాదుకు పోటీగా వైఎస్ఆర్ సీపీ నేతలు కూడా సీఈసీని కలవనున్నారు. చంద్రబాబు హయాంలోనే నకిలీ ఓటర్లను చేర్చారని వాటిని తొలగిస్తున్నట్లుగా చెప్పారు. ప్రస్తుతం ఏపీలో 60 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని అన్నారు. అవన్నీ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే చేర్చారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

## నింగికి నిచ్చెనలా బిల్డింగులు

ఓ లిస్ట్‌ను కూడా షేర్ చేశారు. ప్రాజెక్టు పేరుతో పాటు సైట్ లొకేషన్, ఆ బిల్డింగులో ఎన్ని అంతస్తులు ఉండనున్నాయి అనుమతులు జారీ చేసిన తేదీ, ఎప్పటికి పూర్తవుతుందనే వివరాలను కూడా పొందుపరిచారు.

## అసెంబ్లీ ఎన్నికలు టీడీపీకి అగ్ని పరీక్షే

సుముఖంగా ఉన్నారు. దీని వెనుక చంద్రబాబు వ్యూహం కూడా వేరే ఉందంటున్నారు విశ్లేషకులు, ఇక్కడ కనీసం నాలుగైదు స్థానాలు గెలిచి ఆఫలితాలు చూసి ఆంధ్రాల్లో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని భావిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు.

### హైదరాబాద్, ఖమ్మంపై దృష్టి

హైదరాబాద్‌తో తాను చేసిన అభివృద్ధి ఇప్పటికీ చెక్కు చెదరలేదని, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఆంధ్రా ప్రభావం, సెటిలర్లు ఎక్కువగా ఉంటారు. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల్లో గెలుపు అవకాశాలు ఉంటాయని బాబు భావిస్తున్నారు. ఇక ఆంధ్రా సరిహద్దులో ఉన్న ఖమ్మంలో కూడా టీడీపీకి పట్టు ఉంది. ఇటీవల నిర్వహించిన సభకు భారీగా నాయకులు తరలి వచ్చారు. దీంతో ఖమ్మంలో కూడా కొన్ని సీట్లు గెలిచే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో 5 అసెంబ్లీ స్థానాలైనా గెలవాలని బాబు భావిస్తున్నారు. ఈమేరకు అభ్యర్థులను ప్రకటించిన వెంటనే బస్సు యాత్ర కూడా చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు సూచించారు.

## ఆటోమొబైల్, ఫార్మా, టూరిజం రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి

మార్పులు చేశామని, ఈ దశాబ్దంలో భారతదేశం ప్రపంచంలో మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారుతుందని అన్నారు. నేను హామీ ఇస్తే, నేను పూర్తి బాధ్యత వహిస్తానని మోదీ ఈ సందర్భంగా స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆటో మొబైల్, ఫార్మా, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు శర వేగంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ రంగాల్లో యువతకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2030 నాటికి కేవలం పర్యాటక రంగం మాత్రమే ఆర్థిక వ్యవస్థకు రూ.20 లక్షల కోట్లు కంట్రిబ్యూట్ చేస్తుందని వెల్లడించారు. దాదాపు 13 నుంచి 14 కోట్ల దాకా కొత్త ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఆహారం నుంచి ఫార్మాస్యూటికల్స్ వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్‌ల వరకు అన్ని రంగాలు వృద్ధి చెందితేనే భారత ఆర్థక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రూ.4 లక్షల కోట్ల విలువైన ఫార్మా రంగం 2030 నాటికి రూ.10 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన ఫార్మా పరిశ్రమను ఉదాహరణగా చూపించి వెల్లడించారు. దీని ప్రకారం, దశాబ్ద కాలంలో ఫార్మా పరిశ్రమకు యువత అవసరం ఎంతో ఉందని, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆటోమొబైల్ రంగం కూడా వేగంగా వృద్ధి చెందుతుందని దానిని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు యువ శక్తి అవసరం చాలా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలోనూ అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌ను ఉదాహరణగా చూపిస్తూ, రాష్ట్రంలో సుపరిపాలన కారణంగా చట్టబద్ధమైన పాలనను స్థాపించడానికి దారితీసిందని, ఇది చాలా పెట్టుబడులను తీసుకువచ్చిందని మోదీ వెల్లడించారు. రాష్ట్రంలో భద్రతాయుతమైన వాతావరణం ఉంటేనే చట్టబద్ధమైన పాలనను అమలు చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం సాధ్యమవుతుందని అన్నారు. ఇది ప్రజల్లో విశ్వాసాన్ని నింపుతుందని, పెట్టుబడులను కూడా తీసుకువస్తుందని అన్నారు. నేరాల రేటు పెరుగుతున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని మోదీ స్పష్టంచేశారు. అనంతరం మోదీ జన్‌ధన్ యోజన గురించి ప్రస్తావించారు. తొమ్మిదేళ్ల క్రితం ఈ రోజున జన్‌ధన్ యోజన ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకం ఆర్థిక ప్రయోజనాలతో పాటు ఉద్యోగ కల్పనలో కీలక పాత్ర పోషించిందని ప్రధాన మంత్రి వెల్లడించారు.

## విద్యుత్ ఉద్యమంలో మృతులకు శ్రద్ధాంజలి

**విజయవాడ** విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పోలీసు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు వామపక్ష కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటించి కార్యక్రమాన్ని విజయవాడ లెనిన్ సెంటర్ లో నిర్వహించారు. కార్యకర్తలు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు సిపిఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మునిసినల్ కౌన్సిల్ భేటీ రసాభాస

**తాడిపత్రి** అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రసాభాస చోటుచేసుకుంది. టీడీపీ, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ఘర్షణకు దిగారు. దీంతో సమావేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీకి చెందిన కౌన్సిలర్ రాబర్ట్.. ఇటీవల వైసీపీ గూటికి చేరారు. అయితే మున్సిపల్ స్థలాన్ని అక్రమించారని టీడీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే రాబర్ట్‌ను మూడు మీటింగ్‌లకు సస్పెండ్ చేయాలని టీడీపీ ప్రతిపాదించింది. ఇందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అయితే దీనిని రాబర్ట్‌తో పాటు వైసీపీ కౌన్సిలర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే వైసీపీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పోడియాన్ని ముట్టడించారు. దీంతో వైసీపీ కౌన్సిలర్ల తీరుపై మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నోటిఫికేషన్ వద్దు... రెగ్యులరైజ్ ముద్దు

- మానవహారంతో ఏఎన్ఎంల నిరసన
- అరగంట పాటు అంబెడ్కర్ చౌరస్తాలో స్తంభించిన ట్రాఫిక్
- ప్రభుత్వం దిగిరాకుంటే సమ్మెను ఉధృతం చేస్తానీ
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ



**జగిత్యాల** వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లో ఏఎన్ఎంలుగా 16 ఏళ్లుగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు.జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియూసి అనుబంధ తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో జరుగుతున్న సమ్మె సోమవారం13 వ రోజుకు చేరుకోగా ఏఎన్ఎంలు అంబెడ్కర్ చౌరస్తాలో మనవహారంగా ఏర్పడి నోటిఫికేషన్ వద్దు... రెగ్యులరైజ్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో అంబెడ్కర్ చౌరస్తాలో నాలుగు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. జగిత్యాల టౌన్ ఏఎస్ఐ వేణుగోపాల్ రావు మహిళా సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఏఎన్ఎం నేతలతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా ఇతర డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారిని చేసి మమ్మల్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు.మేము రోడ్డెక్కే పరిస్థితికి ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమంటూ దుయ్యబట్టారు. మాకు వేరే అప్షన్ లేదని, కేవలం రెగ్యులరైజ్ మాత్రమేనని , మహిళలం 13 రోజులుగా సమ్మె చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి రెగ్యులర్ చేయాలని మధురిమ డిమాండ్ చేశారు.మా బిడ్డలను రెగ్యులరైజ్ చేసి రాష్ట్రంలోని సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని ఏఎన్ఎం ల పక్షాన మధురిమ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.మాకు న్యాయం జరిగేవరకు శాంతియుత పోరాటం చేస్తూనే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని మధురిమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరజ, పద్మ, ఎలిజబెత్, ఊర్మిల,శిరీష, మేరీ, శారద, శిరీష, సుప్రియ, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత,గణిత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, రాధ, శైలజ, సునీత, అహల్య, లక్ష్మీకాంత, సుగుణ, మహేశ్వరి, షాలిమున్నిసా,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అక్టోబర్ 31 వరకు గడువు



**జగిత్యాల** గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కేవలం నోటరీ ద్వారా కొనుగోలు చేసిన పట్టణ ప్రాంత వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 84 తేదీ26.07.2023 ద్వారా వెసులుబాటు కల్పించినందున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల పరిధిలో నోటరీ భూములు కలిగి ఉన్న వారు మీ-సేవ ద్వారా అక్టోబర్ 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.వో 84 ను అనుసరిస్తూ,125 గజాల లోపు స్థలం కలిగి ఉన్న వారి నోటరీ ప్లాట్లను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా రెగ్యులరైజేషన్ చేయడం జరుగుతుందని, 125 గజాలు దాటిన వాటికి ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం స్టాంప్ డ్యూటీ, రూ. 5 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసే సమయంలో నోటరీ డాక్యూమెంట్ తో పాటు ఆ భూమికి సంబంధించిన లింక్ డాక్యూమెంట్లు, ఆస్తి పన్ను, కరెంటు బిల్లు, నీటి పన్ను చెల్లించిన రసీదులు, ఇతర ఆధారాలు ఉంటే వాటిని జత చేయాలని సూచించారు. నోటరీ భూముల క్రమబద్ధీకరణ వల్ల పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, సులభంగా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని, బ్యాంకు ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటరీ ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారందరూ నిర్ణీత గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## పోలీసు స్పందనకు 140 ఫిర్యాదులు

- విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం
- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి





**నంద్యాల** నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 140 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు . చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.స్పందన ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్థలు,అత్తరింటి వేదింపులు మొదలగునవి ఉన్నాయిఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉ. వెంకట రాముడు , స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జె.వి సంతోష్ , పాల్గొన్నారు.


# వెంకట్ ప్రభు టీం నుంచి
# 68 క్రేజీ అప్‌డేట్స్..!

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రస్తుతం లియో సినిమాతో బిజీగా ఉన్నాడు. దళపతి 67గా వస్తున్న ఈ చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. దీంతోపాటు వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో దళపతి 68 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. తాజాగా వెంకట్ ప్రభు టీం నుంచి ఇంట్రెస్టింగ్ వార్త ఒకటి నెట్టంట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కీలక పాత్రల కోసం మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, కన్నడ స్టార్ హీరో రాజ్‌కుమార్‌తో చర్చలు కొనసాగుతున్నాయని ఇన్‌సైడ్ టాక్. వీరిద్దరూ విలన్స్‌గా కనిపిస్తారని వార్తలు వస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయి. తాజా టాక్ ప్రకారం ఇందులో విజయ్ తండ్రీకొడుకులుగా ద్యుయల్ రోల్‌లో కనిపించబోతున్నాడు. నవంబర్ చివరలో ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. పక్కా పొలిటికల్ జోనర్‌లో ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఉండబోతుందని కూడా ప్రకటించేశాడు గతంలోనే ప్రకటించేశాడు వెంకట్ ప్రభు. పాన్ ఇండియా కథాంశంతో రానున్న దళపతి 68లో సీనియర్ హీరోయిన్ జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ అవగా.. మరోహీరోయిన్‌గా ప్రియాంక అరుళ్ మోహన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2000వ సంవత్సరంలో వచ్చిన ఖుషి తర్వాత విజయ్-జ్యోతిక కాంబో ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య విలన్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు.



# బుట్ట బొమ్మ సింగర్
# అర్మాన్ మాలిక్ ఎంగేజ్‌మెంట్..

బుట్ట బొమ్మా బుట్ట బొమ్మా పాటతో టాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు పాపులర్ సింగర్ అర్మాన్ మాలిక్ . ఈ పాట ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. హిందీతోపాటు తెలుగులో సూపర్ హిట్స్ పాడిన అర్మాన్ మాలిక్ తన పర్సనల్ లైఫ్‌లో కొత్త అడుగు వేశాడు. తన ఫాలోవర్లు, అభిమానులతో ముఖ్యమైన విషయాన్ని షేర్ చేసుకున్నాడు. ఆష్నా ష్రాఫ్ తో తన నిశ్చితార్థం జరిగినట్టు తెలియజేశాడు అర్మాన్ మాలిక్.మా చిరకాల ప్రయాణం కేవలం ఇప్పుడే మొదలైంది.. అంటూ ఆష్నా ష్రాఫ్ చేతి వేలికి ఉంగరం తొడుగుతున్న స్టిల్‌తోపాటు హ్యాపీ మూడ్‌లో ఉన్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఆష్నా ష్రాఫ్ ఇండియన్ ఫ్యాషన్-బ్యూటీ బ్లాగర్, యూట్యూబర్. ఈ భామ అ2023 అవార్డు కూడా అందుకుంది. అర్మాన్ మాలిక్-అష్నా ష్రాఫ్ త్వరలోనే వెడ్డింగ్ వివరాలు వెల్లడించనున్నారు.



### రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని
## సినిమా చూసిన హృతిక్ రోషన్..


బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ఆలియా భట్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని' అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు కరణ్ జోహార్ దర్శకత్వం వహించాడు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ఆలియా భట్ కాంబోలో 2019లో వచ్చిన గల్లీ భాయ్ సినిమా బ్లాక్ బస్టర్ అయిన విషయం తెలిసిందే. ఇక వీరిద్దరి కలయికలో వచ్చిన తాజా చిత్రం 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని'అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు కరణ్ జోహార్ దర్శకత్వం వహించాడు. దాదాపు ఏడేళ్ల తర్వాత కరణ్ ఈ సినిమాతో మెగాఫోన్ పట్టాడు. ఇక జూలై 28న విడుదలైన ఈ చిత్రం మంచి మౌత్ టాక్‌తో 250 కోట్ల వరకు కలెక్ట్ చేసి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తాజాగా ఈ సినిమా చేసిన బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ సినిమాపై స్పందించాడు. చూశాను. ఇది పక్క ఇండియన్ ఎంటర్‌టైనర్. సినిమా చాలా బాగుంది. ఈ మూవీ స్టోరీ, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, యాక్టింగ్ అన్ని బాగున్నాయి. ఈ సినిమా మళ్లీ చూస్తాను. మీరు కూడా థియేటర్లో చుడండి. ఇది లార్జ్ స్క్రీన్‌లో చూసే సినిమా" అంటూ హృతిక్ ట్విట్టర్‌లో రాసుకోచ్చాడు.



# యంగ్ హీరోయిన్లకు పోటీ ఇస్తున్న మలైకా అరోరా..

నటిగా, మోడల్‌గా, ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌గా, డ్యాన్సర్‌గా.. ఎప్పటికపుడు కొత్త కొత్త యాంగిల్స్‌ను పరిచయం చేస్తూ అభిమానులు, ఫాలోవర్లను ఖుషీ చేస్తుంటుంది బాలీవుడ్ భామ మలైకా అరోరా ఈ బ్యూటీ ఐదు పదుల వయస్సుకు దగ్గరైనా.. ఆ ఛాయలేమీ కనిపించకుండా మెయింటైన్ చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. తెలుగులో అతిథి, గబ్బర్ సింగ్ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌తో ఈ బ్యూటీ టాలీవుడ్ ప్రేక్షకులను కూడా పలుకరించింది.నెట్టింట చురుకుగా ఉండే మలైకా అరోరా.. కుర్ర హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోని విధంగా మెస్మరైజింగ్ ఫిజిక్ మెయింటైన్ చేస్తూ ఔరా అనిపిస్తుంది. మలైకా అరోరా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్ తో ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. జిమ్ సెషన్ కు మాత్రం పక్కా టైం కేటాయిస్తుంది.

ఈ డ్యాన్సింగ్ క్వీన్ ఎప్పటిలాగే ముంబైలోని జిమ్ సెషన్‌కు హాజరైంది. సెషన్ ముగిసిన తర్వాత జిమ్ వేర్‌లో బయటకు వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఈ భామకు రోజురోజుకీ వయస్సు తగ్గుతుందా..? ఏంటీ అని తెగ చర్చించుకుంటున్నారు మలైకా అరోరా తాజా లుక్ చూసిన నెటిజన్లు. అప్పుడప్పుడు పొట్టి స్కర్ట్‌లో కూడా కనిపిస్తూ సందడి చేస్తుంది మలైకా అరోరా.



## ఈ సారి లెంగ్తీ రన్‌టైంతో వస్తోన్న సినిమాలు..




సినిమాల నిడివి కథను బట్టి రెండు నుంచి రెండున్నర గంటల వరకు ఉండటం సాధారణంగా చూస్తుంటాం. అయితే అంతకుమించిన లెంగ్తీ రన్‌టైం తో సినిమాలు మాత్రం ఎప్పుడో కానీ ప్రేక్షకుల ముందుకు రావు. ఎందుకంటే సగటు ప్రేక్షకుడిని లెంగ్తీ రన్ టైం (రెండున్నర గంటలకు మించి) పూర్తయ్యే వరకు సీట్లలో కూర్చోబెట్టాలంటే మాత్రం డైరెక్టర్‌కు పెద్ద టాస్క్ అనే చెప్పాలి. కథ డిమాండ్‌తో సంబంధం లేకుండా లెంగ్తీ రన్‌టైం తో సినిమా చేస్తే ప్రేక్షకులకు బోరు కొట్టే అవకాశాలుంటాయి.కథానుగుణంగా తప్పనిసరి అయితే తప్ప ఈ సాహసం చేయరు. అయితే ఈ సారి మాత్రం ఆ సాహసం చేయడానికి మేము రెడీ అంటూ చాలా మంది దర్శకులు వస్తున్నారు. సెప్టెంబర్‌లో బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు విడుదల కాబోతున్నాయి. వీటిలో ఒకటి షారుఖ్ ఖాన్‌నటిస్తోన్న జవాన్‌సెప్టెంబర్ 7న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా రన్‌టైం ఎంతో తెలుసా..? 2 గంటల 49 నిమిషాలు.పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి ఖుషి రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. సెప్టెంబర్ 1న పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా వచ్చిన సెన్సార్ అప్‌డేట్ ప్రకారం ఖుషి రన్‌టైం 165 నిమిషాలు.. అంటే 2 గంటల 45 నిమిషాలు. రెండోది ప్రభాస్ నటిస్తోన్న సలార్ . ఇండస్ట్రీ సర్కిల్ లో రౌండప్ చేస్తోన్న కథనాల ప్రకారం సలార్ 2 గంటల 55 నిమిషాలుండబోతుందట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే లెంగ్తీ రన్‌టైం సినిమాల లిస్ట్‌లో సలార్ కూడా చేరిపోనుంది. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ కూడా లెంగ్తీ రన్ టైం 179 నిమిషాలు (2గంటల 59 నిమిషాలు). మరి ఈ సారి లెంగ్తీ రన్‌టైంతో ప్రేక్షకులను కుర్చీల్లో కూర్చొబెడతారా..? అని చూడాలంటున్నారు సినీ జనాలు.


### "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" నుండి
## "ఐ లవ్ యు" లిరికల్ సాంగ్ విడుదల



తన్విక అండ్ మోక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం ' రాజు గారి అమ్మాయి - నాయుడు గారి అబ్బాయి'. సత్య రాజ్ దర్శకునిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్న "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్రం నుండి యువత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఐ లవ్ యు" లిరికల్ సాంగ్ విడుదలైంది.

ఈ పాట మధురమైన సంగీతం, చక్కని సాహిత్యంతో హృదయాలను ఆకర్షిస్తుంది. రెహమాన్ రచించిన ఈ చిత్ర గీతాన్ని యాజిన్ నిజర్, నూతన్ మోహన్ పాడారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం చేయటం విశేషం. "ఐ లవ్ యు" అనే పాట చిత్ర బృందం యొక్క అంకితభావం మరియు కృషికి నిదర్శనం. చిత్ర నాయికా నాయకులపై చిత్రీకరించ బడ్డ ఈ గీతం యువతరం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది."రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్ర కథాంశం, ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది.ఈ పాట విడుదలకు ముందే విడుదల అయినరాజుగారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి టీజర్ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులలో ఈ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేయడానికి ఈ చిత్రం యొక్క ట్రైలర్ త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రం కొద్ది రోజులలో థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధ మవుతోంది.

### అర్ధరాత్రి సమంతకి
## వీడియో కాల్ చేసిన విజయ్..



టాలీవుడ్ మూవీ లవర్స్, విజయ్ దేవరకొండ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం ఖుషి. నిన్ను కోరి, మజిలీ ఫేం శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సమంత ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సెప్టెంబర్ 1న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది ఖుషి టీం. ఇందులో భాగంగా విజయ్ దేవరకొండ ఓ వీడియో విడుదల చేశాడు.ఈ వీడియోలో విజయ్ సమంతకు వీడియో కాల్ చేయగా.. హాయ్ బానే ఉన్నావా అంటూ సమంత విజయ్‌ను అడుగుతుంది. దీనికి విజయ్ రిప్లయ్ ఇస్తూ.. నిన్ను మిస్ అవుతున్న అని చెబుతాడు. అలానే నీకోసం నా దగ్గర ఒక జోక్ (నాక్ నాక్) ఉందని విజయ్ చెబుతాడు. దీనికి సామ్ సమాధానమిస్తూ.. నిజంగానా.. ఇక్కడ లాస్ ఏంజెల్స్‌లో అర్ధరాత్రి ఒకటిన్నర అయ్యిందని, ఇప్పుడు జోక్ ఏంటి అని అడగడం విశేషం. అనంతరం సామ్ కోసం విజయ్ పాట కూడా పాడాడు. కాగా ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ఇదిలా ఉండగా.. మేకర్స్ లాంఛ్ చేసిన ఖుషి ట్రైలర్ కు మంచి స్పందన వస్తోంది. కశ్మీర్‌కు వచ్చిన విజయ్ దేవరకొండ..అక్కడ లోకల్ అమ్మాయి బేగం (సామ్)ప్రేమలో పడటం.. ఆ తర్వాత తాను బేగం కాదు బ్రాహ్మిణ్ అంటూ సామ్ చెప్పడం, ఇద్దరి మధ్య ఎలాంటి ట్రాక్ నడిచిందనేది కొంచెం సస్పెన్స్‌లో పెడుతూ ఫన్, రొమాంటిక్ టచ్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.ఖుషి నుంచి విడుదల ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. ఆరాధ్య సాంగ్‌తోపాటు మిగిలిన పాటలు మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రానికి మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

# నేనేమైనా ఎన్టీఆర్‌కు ఇల్లీగల్ భార్యనా?

## - పురందేశ్వరి పై లక్ష్మీపార్వతి ఫైర్



అమరావతి(ప్రశ్న న్యూస్) దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఇవాళ రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా స్మారక నాణెం విడుదల చేశారు. అయితే ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరినీ ఆహ్వానించిన కేంద్రం ఆయన సతీమణి లక్ష్మీపార్వతిని మాత్రం ఆహ్వానించలేదు. దీనిపై ఆమె ఇవాళ నిప్పులు చెరిగారు.ఎన్టీఆర్ భార్యనని తాను బోర్డు కట్టుకు తిరగాలా అని ప్రశ్నించారు. ఇందుకు కారణమైన పురందేశ్వరిపైనా రెచ్చిపోయారు.ఎన్టీఆర్ నాణెం విడుదల ప్రభుత్వ కార్యక్రమం అయితే ప్రోటోకాల్ ప్రకారం తనను పిలవాలని లక్ష్మీపార్వతి తెలిపారు. ఎన్టీఆర్ భార్యగా తనకు ఆహ్వానం అందాలన్నారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన వాళ్ళు ఇవాళ ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారని, తనకు మాత్రం ఆహ్వానం లేదన్నారు. ఎన్టీఆర్ నాణెం విడుదల కార్యక్రమానికి వెన్నుపోటు పొడిచిన వాళ్ళు వెళ్లడం అభ్యతరకరమని లక్ష్మీపార్వతి ఆక్షేపించారు.

## ఆ పార్టీ తీరు హంతకుడే సంతాప సభ

# పెట్టినట్లుంది : ఎమ్మెల్సీ కవిత




కామారెడ్డి (ప్రశ్న న్యూస్): కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నది. దేశాన్ని, రాష్ట్రాన్ని ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పెట్టి దళితులకు ఏమో చేస్తామనడం భావ దారిద్ర్యం తప్పా మరొకటి కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చి ఎస్సీ డిక్లరేషన్ చేయడం అర్రస్ పాట పాడినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఎస్సీలను ఎన్నో ఏండ్లు పేదరికంలో ఉంచిన చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. ఆ పార్టీ రాజకీయ లబ్ధికోసం చేసే ఎత్తుగడలు తప్పా దళితుల కోసం చేసేదేమీ లేదన్నారు. ఇన్ని రోజులు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏం చేసిందని ప్రశ్నించారు.రైతుల కోసం బీజేపీ మీటింగ్ పెట్టడం, ఆ సభకు అమిత్ షా రావడం, హంతకుడే రైతులకు సంతాపం తెలిపినట్టుందని మండిపడ్డారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. దళితుల కోసం పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అదే కర్ణాటక రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని కుంటి సాకుగా చెప్తూ ఉచిత పథకాలను ఎత్తి వేసిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన రైతు బంధును కాపీ కొట్టి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.. 13 కోట్ల మందికి రైతు బంధు ప్రారంభించి 2.5 కోట్ల మందికే ఇస్తున్నారు. రాష్ట్రంలో మాత్రం అందరికీ ఇస్తున్నామని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు.

## డిసెంబర్‌లోనే

# లోక్‌సభ ఎన్నికలు

## - హెలికాప్టర్లను బుక్ చేసిన బీజేపీ : మమతా బెనర్జీ




కోల్‌కతా (ప్రశ్న న్యూస్): ఈ ఏడాది డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు పాలక బీజేపీ పావులు కదుపుతున్నదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం కోసం కాషాయ పార్టీ అన్ని హెలికాప్టర్లను బుక్ చేసిందని చెప్పారు. మమతా బెనర్జీ సోమవారం టీఎంసీ యువజన విభాగం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మూడోసారి అధికార పగ్గాలు చేపడితే దేశం నిరంకుశ పాలనలోకి నెట్టబడుతుందని దీదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోనే సార్వత్రిక ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇతర పార్టీలకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రచారం కోసం దేశవ్యాప్తంగా హెలికాప్టర్లను ఆ పార్టీ బుక్ చేసిందని దీదీ పేర్కొన్నారు. ఇప్పటికే మతాల మధ్య చిచ్చు రేపిన బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అది విద్వేష జాతిగా మార్చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బెంగాల్‌లో మూడు దశాబ్దాల సీపీఎం పాలనకు తాను పాతరేశానని, అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలు గోలీ మారో నినాదాలు చేశారని, వర్సిటీలో విద్వేష నినాదాలు చేసిన వారిని అరెస్ట్ చేయాలని పోలీసులకు సూచించినట్టు ఆమె తెలిపారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# విచ్చలవిడిగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- మామూళ్లు ఇస్తే ఏమైనా చేసుకోండి అంటూ వదిలేస్తున్న అధికారులు
- జనావాసాల మధ్య అక్రమ షెడ్లు నిర్మించ వద్దని కాలనీవాసుల విన్నపం
- రెసిడెన్షియల్ జోన్ ని కమర్షియల్ జోన్ గా మారుస్తున్న అవినీతి అధికారులు






హైదరాబాద్( ప్రశ్న న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ వార్డ్ పరిధిలోనిరామకృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బహిరంగ బోడు పెట్టారు ఇది కేవలం రెసిడెన్షియల్ జోన్ దీన్ని కమర్షియల్ జోన్ గా మార్చవద్దని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ డివిజన్ రామకృష్ణ కాలనీ లో యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి.కానీ అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల అవినీతి అధికారుల అండదండలు ఉండడంతోనే పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెబుతున్నారు.అయినప్పటికీ దాన్ని ఆచరించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినివస్తున్నాయి. ఫిర్యాదులు చేస్తే అధికారులు మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన లేకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా మున్సిపాలిటీ పరిధిలోని బోడుప్పల్ ల్లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇంత భారీ అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతున్న అధికారులు దృష్టికి రాలేదు అంటే అసలు డ్యూటీ చేస్తున్నారా.? లేక కాలక్షేపం చేస్తున్నారా.? బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ కే తెలియాలి. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిలో కమిషనర్ మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పత్రికల్లో కథనాలు వచ్చిన కమిషనర్ చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమా.? అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. ఇప్పటికైన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు చేపడుతున్న నిర్మాణాదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

### కార్పొరేటర్ మౌనం ఎందుకు.?



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకటవ వార్డు పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ పై కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మౌనం వహించడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కానీ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ పరిధిలో షెడ్లు నిర్మించ వద్దని రామకృష్ణ కాలనీ రెసిడెన్షియల్ ప్రాంతం కాబట్టి ఇక్కడ షెడ్లు నిర్మించే వద్దని బోర్డు ఏర్పాటు చేసిన అవినీతి అధికారులు ప్రజాప్రతినిధులు కానీవాసుల విన్నపాన్ని పక్కన పడేసి కాసులే లక్ష్యంగా అక్రమ షెడ్లను నిర్మించడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ పట్టించుకోకపోవడం అక్రమ షెడ్లను ప్రోత్సహించడం జరుగుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయమని కాలనీవాసులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

ప్రజాప్రశ్న EFFECT

## అక్రమ నిర్మాణాలు

# సహించేది లేదు: ఏసీపి రజిత

- శాంతినగర్ లో అక్రమ నిర్మాణం కూల్చివేత
- రాజకీయ నాయకుల మాటలు విని అక్రమ నిర్మాణాలు చేయకండి
- నాయకులకు చేతనైతే సమస్యలపై పోరాడండి ఆక్రమణ నిర్మాణాలను ప్రోత్సహించకండి
- కార్పొరేటర్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాల ఒత్తిడిని ఏసిపి తట్టు కునేనా.?








తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని సికింద్రాబాద్ సర్కిల్ ఏసిపి రజిత పేర్కొన్నారు. ఇటీవల అధికారుల బదిలీపై సికింద్రాబాద్ సర్కిల్ కు ఏసీపీగా వచ్చిన రజిత అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. గతంలో ఏసీపీగా ముంతాజ్ బేగం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడడంతోపాటు భారీగా లంచాలు తీసుకొని నోటీసులు కూడా జారీ చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దానితో కొత్తగా వచ్చిన ఏసిపి అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నోటీసులు ఇవ్వడంతో పాటు కూల్చివేతలు ప్రారంభించారు. శాంతినగర్ లోని అక్రమ నిర్మాణం పై అనేక ఫిర్యాదులు రావడంతో సోమవారం కూల్చివేతలు చేశారు. అయితే సీతాఫలమండి డివిజన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చాలా ఫిర్యాదులు ఉన్నాయని వాటిని త్వరలో కూల్చివేస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణదారులు, రాజకీయ నాయకులను ఆశ్రయించి అక్రమ నిర్మాణాలు చేపిస్తే కూల్చివేతలు తప్పవని జిహెచ్ఎంసి నియమా నిబంధనలు ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొన్ని అక్రమ నిర్మాణాల వద్ద స్థానిక ఎమ్మెల్యే పేరుతో నిర్మాణాలు జరుగుతున్నాయని అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే పేరును ప్రస్తావిస్తే సహించేది లేదన్నారు. మరి సీతాఫలమండి డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సహకారంతో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి కొత్తగా వచ్చిన ఏసిపి వాటిపై చర్యలు తీసుకుంటారో లేక ప్రజాప్రతినిధుల అధికారానికి బలవుతారో వేచి చూడాలి. అసలే సికింద్రాబాద్ నియోజకవర్గం అందులో రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల జోక్యం ఎక్కువే అక్రమ నిర్మాణాలలో..

# కాలేరు వెంకటేష్, కృష్ణ యాదవ్ మధ్య పోటీనా.?

- బిజెపిలో చేరనున్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్
- అంబర్ పేట టికెట్టు కృష్ణ యాదవ్ కేనా.?
- అంబర్ పేట నియోజకవర్గంలో స్పీడుగా మారుతున్న రాజకీయ సమీకరణాలు





హైదరాబాద్( ప్రశ్న న్యూస్ ) అంబర్ పేట నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకు ఉత్కంఠ గా మారుతున్నాయని మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బీఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరడం ఖాయం కావడంతో అంబర్ పేట రాజకీయాలు రసవత్తరంగా మారాయని బిజెపి నుంచి అంబర్ పేట నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ కు సీటు కన్ఫామ్ అయ్యిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకేనా కృష్ణ యాదవ్ బిజెపి కండువా కప్పుకోనున్నారా.? బిజెపి నుంచి కృష్ణ యాదవ్ పోటీలో ఉంటే బిఆర్ఎస్ పార్టీ నుంచి కాలేరు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నుంచి హనుమంతరావు శిష్యుడు లక్ష్మణ్ యాదవ్ కు టికెట్ ఇప్పించుకుంటానని ఇదివరకే హనుమంతరావు అనడంతో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ యాదవ్ అయితే పోటీ మాత్రం చాలా రసవత్తరంగా ఉంటుందని కాలేరు వెంకటేష్ కు గట్టి పోటీ ఇవ్వడానికి కృష్ణ యాదవ్ ను బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారా.? అంబర్ పేట నియోజకవర్గ ప్రజలకు మంత్రిగా కృష్ణ యాదవ్ చేసిన సేవలు, నియోజకవర్గంలో చేసిన పనులు ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేదని నియోజకవర్గ ప్రజలతో మంచి సత్సంబంధాలు మెరుగుగా ఉండడంతో కృష్ణ యాదవ్ కు కుల సంఘాలతో సత్సంబంధాలు ఉండడం బిఆర్ఎస్ పార్టీ లో ఉన్న కార్యకర్తలు కృష్ణ యాదవ్ శిష్యులే అని బిజెపి పార్టీలోని సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్ తో అత్యంత సన్నిహితంగా ఉంటారు. అంబర్ పేట లో యాదవ సామాజిక వర్గం ఎక్కువ శాతం ఉండడం ఈ పరిణామాలన్నీ కృష్ణ యాదవ్ కు కలిసొస్తాయని బిజెపి పార్టీ అంబర్ పేట నియోజకవర్గం లో గెలుపు కోసం కృష్ణ యాదవ్ ను పార్టీలో చేర్చుకుంటుందని నియోజకవర్గ ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. అంబర్ పేట నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పై కొంతమంది నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పార్టీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని నియోజకవర్గం లో అభివృద్ధి కూడా ఏమాత్రం జరగలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే కాలేరు వెంకటేష్ కు తిరిగి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఓటమి తధ్యమన్న సాంకేతాలు కూడా హైకమాండ్ దృష్టిలో ఉండడంతో అభ్యర్థిని మారుస్తారన్న ఊహాగానాలకు కేసీఆర్ ప్రకటనతో పరిస్థితి మారిపోయింది దానితో ఎలాగైనా కాలేరు వెంకటేష్ ని ఓటమిపాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులే ఎదురుచూస్తున్నారు. అన్ని పార్టీల నాయకులు కృష్ణ యాదవ్ తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండడం బిజెపి పార్టీలో చేరాక అంబర్ పేట రాజకీయాలు రసవత్తరంగా మారుతాయని అనడానికి కృష్ణ యాదవ్ బిజెపి పార్టీ లో చేరాక జరిగే రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలించి చూస్తే అంబర్ పేట నియోజకవర్గం లో బిజెపి పార్టీ కి పూర్వవైభవం దక్కడం ఖాయమని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588